నవతెలంగాణ

1

మహబూబ్‌నగర్

శనివారం | సెప్టెంబర్ 21. 2024 | www.navatelangana.com

విద్యార్థులకు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు



నవతెలంగాణ జడ్చర్ల

డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జడ్చర్ల, జంతు శాస్త్రం మరియు రసాయన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా "ఓజోన్ క్షీణత -ప్రస్తుత పరిస్థితులు- మానవుని పాత్ర" అనే అంశంపై విద్యార్థులకు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించినటువంటి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.సుకన్య గారు మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో మానవుని కార్యకలాపాల వల్ల ఓజోన్ క్షీణతకు ఏ విధంగా గురవుతుందో ఆకర్షణీయంగా, సందేశాత్మకంగా తయారుచేసిన వివిధ పోస్టర్లను, ఓజోన్ పరిరక్షణఏ విధంగా చేయాలో వివరించిన విద్యార్థులను అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.వి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఓజోన్ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డా.రుఖియా భాను గారు మాట్లాడుతూ ఓజోన్ క్షీణత వల్ల కలిగే పర్యావసనాలను వివరించారు. జంతు శాస్త్ర విభాగాధిపతి వి.వేణు గారు మాట్లాడుతూ మానవుని కార్యకలాపాల వల్ల ఓజోన్ పొర ఏ విధంగా క్షీణతకు గురవుతుందో అదే విధంగా నేడు మానవునికి, జీవజాలానికి వాటిల్లుతున్న ముప్పుని వాటిని నివారణ గురించి వివరించారు. 28 టీములుగా మొత్తం 84 మంది విద్యార్థులు వివిధ రకాల పోస్టర్లను తయారు చేసి వారి ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలు డా. ఇ. పావని, డా. బి.నాగలక్ష్మి, ఎల్. ప్రవీణ్ కుమార్ లు వ్యవహరించారు. కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ బహుమతి శయ్యేస్త అఙ్మి, ఎస్ మనీషా, ఉమ్మమ సర్వత్,ద్వితీయ బహుమతి షేక్ షాజియా, కె.మౌనిక,కె.దీపిక, తృతీయ బహుమతి ఎమ్. రాజేశ్వరి, ఎ .స్వప్న, కె.భూమిక లకు అందజేశారు. ప్రత్యేక బహుమతిని జి.అశ్విత, ఎస్.శిరీష టీంకు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఇశత్ సుల్తానా, సిహెచ్. వెంకటేశ్వర్లు, ఎ. రజని, జె.విక్రమ్ కుమార్, వి.రాజేష్ కుమార్, చిరంజీవి, తిమ్మప్ప, నరసింహ, అధ్యాపక, అధ్యాపకేతర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

డీఐఈఓ కు ఘన సన్మానం



నవతెలంగాణ-మహబూబ్ నగర్

ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారిని శుక్రవారం ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.జిల్లా కేంద్రంలోని ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో సన్మానంచేశారు. సందర్భంగా డీఐఈఓ కౌసర్ జహాన్ మాట్లాడుతూ విద్యారంగంలో మహబూబ్ నగర్ జిల్లాను ఉన్నత స్థానంలోకి తీసుకురావాలని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి మోటివేషన్ క్లాసెస్ ,కెరియర్ గైడెన్స్ క్లాసెస్ నిర్వహించి వారి ఉజ్వల భవిష్యత్తుకు యాజమాన్యాలు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు విజేత వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి ,ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, భూపాల్ రెడ్డి, రాఘవేంద్రరావు వెంకట్‌రెడ్డి వివిధ కళాశాల యాజమాన్యాలు సూపరింటెండెంట్ సందీప్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది సాదిక్, అలి, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో శ్రమదానం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ ,పీజీ కళాశాల అటానమస్ ఎన్ఎస్ఎస్ 4 యూనిట్ల ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల ఆవరణలో వాలంటీర్లు ప్లాస్టిక్ మరియు కాగితాలను తొలగించి శుభ్రం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్ తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్లు శ్రమదానం వంటి సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు ప్లాస్టిక్ వలన మరియు చెత్త చెదారం వలన కలిగే దుష్ఫలితాలను వివరించి వాటి వాడకాన్ని తగ్గించే విధంగా అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఈ శ్రీనివాసులు శ్రీవాణి హేమనీల మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న ఆవ రణలో ప్లాస్టిక్ కానీ చెత్త కాగితాలు ముళ్ళ పదలుగాని ఉండరా దన్నారు.కార్యక్రమంలో అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు

ఆర్ఎంపీ సమీర్ పై నిర్భయ చట్టం కింద కేసు : సీఐ

నవ తెలంగాణ మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సహస్ర న్యూ లైఫ్ ఆస్పత్రి యజమాని ఆర్ఎంపీ వైద్యుడు మహమ్మద్ సమీపై నిర్భయ చట్టం తో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సీఐ కనకయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాడూరు మండలం యాత్మతాపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి స్వప్న అనే మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించినట్లు సదరు మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.విచారణ జరుగుతుందని త్వరలోనే నిందితుడిని అరెస్టు చేస్తామని సీఐ తెలిపారు. ఇదిలా ఉండగా నిందితుడు సమీర్ గురువారమే పారిపోయినట్లు సమాచారం.

ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి

- మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహ చారి



నవతెలంగాణ- నవాబుపేట

ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహ చారి అన్నారు.శుక్రవారం తన నివాసంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో వాడవాడలా వినాయకుడిని ఏర్పాటు చేసుకొన్న నిమజ్జన కమిటీ సభ్యులకు దాదాపు 400 మందికి జేకే ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం భోజనాలు ఏర్పాటు చేసి అదే వినాయక కమిటీలను యువజన కమిటీలుగా మార్చుకొని గ్రామ అభివృద్ధిలో భాగ్యస్తులు కావాలని ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు . సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రజలు లబ్ధి పొందేలా చూడాలని ఆధార్ కార్డు ఇంటిపేర్లు తప్పులుగా ఉండడం చేత ప్రభుత్వ పథకాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రుణమాఫీలో ఇబ్బందులు అవుతున్నాయని వాటి గురించి అవగాహన కల్పించాలని గ్రామంలో శ్రమదానాలు చేయాలని జాతీయ జెండాల ఆవిష్కరణలో పాల్గొనాలని జాతీయ నాయకుల వర్ధంతి జయంతి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

68వ ఎస్జీఎఫ్ మండల స్థాయి పోటీలు ప్రారంభం

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండలంలోని తిరుమలాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 68వ ఎస్జీఎఫ్ మండల స్థాయి టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. సభ ప్రాంగాహనికి జ్యోతి ప్రజ్వలన చేసిన తరువాత విద్యార్థులు గౌరవ వందనం తెలిపారు. అనంతరం వారు సభ ప్రాంగణంలో మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి. శారీరక ఉల్లాసమే మానసిక ఉల్లాసమన్నారు.అనంతరం క్రీడాకారులతో పరిచయం చేస్తూ వాలీబాల్ ఆటను సర్వీస్ చేస్తూ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లా ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బచ్చిరెడ్డి, పోలేపల్లి యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

అదనపు బస్సు కోసం విద్యార్థుల రాస్తారోకో

నవతెలంగాణ-బాలానగర్



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం చేయటంతో మహిళలు బస్సు కోసం వేచి చూడడమే తప్ప ప్రైవేట్ వాహనాలలో వెళ్ళటంలేదు. అదే పాఠశాల సమయానికి ఒకే బస్సు రావడంతో ప్రయాణికులు పాఠశాల విద్యార్థులు రావడంతో డ్రైవర్ కండక్టర్ కొన్ని స్టేజీల వద్ద బస్సు ఆపకపోవడంతో కాలేజీకి పాఠశాలలకు వెళ్లలేక పోతున్నామని షాద్‌నగర్. నవాబుపేట మండలాలకు వయా ఉడిత్యాల వెళ్లే బస్సు అధిక జనంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేకపోతున్నట్లు ఈదమ్మ గడ్డ పాఠశాల విద్యార్థులు శుక్రవారం బస్సులను నిలిపివేశారు.మాకు ఉదయం ఏడున్నర గంటలకు షాద్‌నగర్. నవాబుపేటమండలాలకు నడపాలని కళాశాల విద్యార్థులు రాస్తారోకో చేశారు.

నష్టాలలో **ఖరీఫ్...**

కష్టాలలో రబీ

- అందని పెట్టుబడి సహాయం.. సబ్సిడీ విత్తనాలు
- రబీలో ఆరుతడి పంటలపై దృష్టి పెట్టిన రైతులు
- వేరుశన, మొక్కసాగుపై దృష్టి
- పెట్టుబడి సహాయం అందించాలని కోరుతున్న రైతులు



ఖరీఫలో సాగు చేసిన పంటలకు ఇచ్చే పెట్టుబడి సహాయం కనీసం రబీకైనా అందేలా లేదు. ఆరుకాలం కష్టం చేసినా.. అధిక వర్షాలకు పత్తి, మొక్క కంది వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. లాభాలు ఏమో కాని కనీసం పెట్టుబడులు అయినా వచ్చేటట్లు లేదు.ఇప్పుడు రైతులు రభీ సాగుపై దృష్టి పెట్టారు. ఇప్పటికైనా పెట్టుబడి సహాయం ఇస్తారో లేదో చూడాలి. ఆరుతడి పంటలు సాగు చేసిన రైతులకు ఆర్థిక సహాయం ఇస్తేనే రభీలో రైతులకు ఇబ్బందులు ఉండవు.ఇప్పటికైనా రైతులకు అప్పుల్లో కూరుకపోకుండా పెట్టుబడి సహాయం అందించి ఆదుకోవాలని పలు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు. ముఖ్యంగా ఖరీఫ్‌లో పంటలు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరుతున్నారు. పరిహారాన్ని గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని అంచనా వేయాలని డిమాండ్ చేస్తున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఈసారి ఖరీఫ్ పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. అధిక వర్షాలకు పత్తి, కందితో పాటు మొక్క, వరి పంటలు సైతం నేలకొరిగాయి. పంటలు కాపాడుకునే ప్రయత్నంలో రైతులు ఉంటే అంతు చిక్కని ఎర్రతెగులు వచ్చి పత్తి కాయలు మురిగిపోయాయి. పూతఆకు మురిగిపోయింది. వరి,కంది, మొక్క పంటలు సైతం వర్షానికి దెబ్బ తిన్నాయి.జూరాల,కృష్ణ వంటి లోతట్టు ప్రాంతాలల్లో నష్టపోయిన పంటల పరిశీలన ఆలస్యం అయితే నష్టం ఆనవాళ్ల లేకుండా పోతాయి. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పంటలను పరిశీలించి నష్టపరిహారం అందివ్వాలని రైతులు కోరుతున్నారు. ఖరీఫ్‌లో జరిగిన నష్టాన్ని పూడ్చు కోవడానికి రైతులు రబీపై దృష్టి సారించారు.ముఖ్యంగా ఈ జిల్లాలో రబీ పంటలలో అత్యధికంగా పల్లి, మొక్క , కంది పంటలను సాగు చేస్తారు.రబీ సాగుపట్ల ఈఏడాది ఆసక్తి చూపుతున్నారు.ముఖ్యంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం, బోరు బావులు,రిజర్వాయర్లలో నీటి మట్టాలు పెరగడం ఊరట కల్గింది. ఉమ్మడి జిల్లాలో 3వేల కోట్ల పెట్టు బడి సహాయం అందజేయాల్సింది. పెట్టుబడి సహాయం లేకు ండా రబీ సాగు చేయడం కష్టం. గత ఖరీఫ్‌కు తెచ్చిన అప్పులుయ తీరేట్లు లేవు. ప్రభు త్వం నుండి పెట్టు బడి సహాయం రాలేదు. రబీలోనైనా సహాయం ఇవ్వాలని రైతు సంఘాలు కోరు తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 1,23,102 మంది రైతులు ఉన్నారు. గద్వాల 95,199 నారాయణపేట 94,359, నాగర్‌కర్నూల్ 1,47,500 వనపర్తి జిల్లాలో 88,948 మంది రైతులు ఉన్నారు. వీరికి ప్రభుత్వం మూడు వేల కోట్లకు పైగా రైతు బరోసా కింది ఆర్థిక సహాయం అందజేయాల్సింది. రైతు బరోసా కింద సహాయం ఇస్తేనే రబీలో సాగు సాఫిగా సాగుతుందని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

మొదలైన రబీ సాగు

ఉమ్మడి జిల్లాలో రబీ పంటల సాగు మొదల య్యింది. ముఖ్యంగా వేరుశనగ సాగుకు దుక్కులు సిద్ధం చేస్తున్నారు. ఎర్ర, తువ్వ, ఇసుక భూములలో వేరుశన పంటల సాగుపై దృష్టి సారించారు. నాగర్‌కర్నూల్, నారాయణపేట, వనపర్తి జిల్లాలో ఈభూములు అధికంగా ఉన్నాయి.వీటి పరిధిలో వేరుశనగ అధికంగా సాగు చేస్తారు. వేరుశనగ సాగుపై రైతులకు ఉన్న సందేహాలను తీర్చేందుకు వ్యవసాయ అధికారులు ప్రయత్నం చేయాలి. ముఖ్యంగా పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రం ఇచ్చే విత్తనాల సాగులో తీసుకోవాల్సిన మెలుకువలు చెప్పి సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది.



రైతు బరోసా వెంటనే అందివ్వాలి

ఖరీఫ్‌లో ఇవ్వాల్సిన రైతు బరోసా రబీ ప్రారంభ అయినా.. ఇవ్వడం లేదు. దీంతో రైతులు ప్రయివేటు అప్పులు తెచ్చి పంటలు సాగు చేసుకుంటున్నారు. వడ్డీ మూడు నుంచి ఐదు రూపాయలు చెల్లిస్తున్నారు.ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం రైతు బరోసా ఇవ్వాలి. లేనిచో రైతాంగం మరింత అప్పుల పాలయ్యే అవకాశాలు ఉన్నాయి.

బాల్‌రెడ్డి,
రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగర్‌కర్నూల్

ఎస్ఎల్ బీసీ ప్రాజెక్టుకు క్రమం తప్పకుండా నిధులు విడుదల చేస్తాం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





నవతెలంగాణ -అచ్చంపేట

నల్గొండ జిల్లాకు సాగునీరు తాగునీరు ఇచ్చేందుకు మన్నేవారిపల్ శివారులో చేపట్టి ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుకు క్రమం తప్పకుండా బిల్లులు మంజూరు చేసి ప్రాజెక్టును పూర్తి చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు .శుక్రవారం అయన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు ,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్రస్థాయి ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి నల్గొండ, నాగర్ కర్నూల్ జిల్లాలకు సాగునీరు అందించనున్న నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని మన్నేవారిపల్లి వద్ద ఉన్న ఎస్-ఎల్ బీసీ సొరంగంను పరిశీలించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎస్ఎల్‌బిసి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రతినెల 14 కోట్ల రూపాయలు అవుతాయని ఇరిగేషన్ శాఖ అధికారుల అంచనాల మేరకు ప్రతినెల క్రమం తప్పకుండా 14 కోట్ల రూపాయల నిధులను ఆర్థిక శాఖ ద్వారా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని , ఒక క్యాలెండర్ ను ఏర్పాటు చేసుకొని టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. అంతేకాక డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ను సైతం పూర్తి చేస్తామని, భువనగిరి, నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, అచ్చంపేట నియోజకవర్గంలోని అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని చేపడుతామని తెలిపారు. నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. అలాగే బ్రాహ్మణ వెల్లేముల,ధర్మారెడ్డి కాల్వ, పిల్లాయిపల్లి కాల్వ, బునియాధిగాని కాలువ లను పూర్తి చేస్తామని చెప్పారు. అంతేకాక ఆయా ప్రాజెక్టుల కింద పెండింగ్లో ఉన్న ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలకు సైతం ప్రాధాన్యత నిచ్చి పరిష్కరిస్తా మన్నారు. నీళ్ల కోసం తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తి చేయడమే తమ ధ్యేయమని ,అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టు లను విభజించుకొని నిధులను మంజూరు చేసి వాటి పూర్తికి ప్రభుత్వం చర్యలు తీసుకుం టున్నదని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్ బీసీటన్నెల్ పనులకు సవరించిన అంచనాల ప్రకారం 4400 కోట్ల పెంచి శుక్రవారం జరిగే క్యాబినెట్ మీటింగ్ లో మంజూరు చేస్తామని ప్రకటించారు. సొరంగం పనుల కోసం అయ్యే ఖర్చును ఏజెన్సీకి సాధ్యమైనంత త్వరగా చెల్లిస్తా మని, ఎట్టి పరిస్థితులలో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ద్వారా 2027 సెప్టెంబర్ 20 నాటికి సాగు నీటిని అందిస్తామని ఆయన తెలిపారు. ఇకపై డిండి ప్రాజెక్టుపై ప్రతివారం సమీక్షించాలని ఇరిగేషన్ సెక్రటరీని ఆదేశించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్ బీసీ హై లెవెల్ కెనాల్ కు సంబంధించి మరమత్తులో ఉన్న 4 వ పంపును మూడు రోజుల్లో మరమ్మత్తు పూర్తి చేసి తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను ప్రాధాన్యతపై పూర్తి చేయాలన్నారు.ప్రతి నెల ఎస్ఎల్బీసీని సమీక్షించాలని కోరారు.రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేం దర్ రెడ్డి మాట్లాడుతూ డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఓవర్ ఫ్లో అవుతున్నందున గొట్టిముక్కల, సింగరాజుపల్లి రిజర్వాయర్లను నింపుకోవచ్చని, అలాగే పిళ్లాయిపల్లి కాల్వ, బునియాధిగాని కాలువ, ధర్మారెడ్డి కాల్వలకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ , నాగార్జునసాగర్ శాసనసభ్యులు జై వీర్ రెడ్డి , ఎమ్మెల్సీ కోటిరెడ్డి , మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,చీఫ్ ఇంజనీర్ వి. అజయ్ కుమార్ ,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,ఎమ్మెల్సీ నర్సిరెడ్డి,రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్, నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా యస్ పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ, నల్గొండ జిల్లా ఎస చంద్ర పవార్, అదనపు కల అచ్చంపేట కల్వకుర్తి ఆర్డిఓలు మాధవి, శ్రీను, ఎస్ఎల్‌బిసి నిర్మాణ సంస్థ జయప్రకాష్ పంకజ్ గౌర్, ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, అధికారులు ఉన్నారు .

డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు పంచాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్, జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్

నవ తెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మండలంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే పేదలకు పంపిణీ చేయాలని ఫారెస్ట్ రైతులకు పట్టాలు ఇవ్వాలని అర్హులైన రైతులకు రుణమాఫీ కాని వారికి వెంటనే రుణం మాఫీ చేయాలని ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తక్షణమే ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ అన్నారు శుక్రవారం రూరల్ మండలంలోని మచన్ పల్లి, రామచంద్రపురం గ్రామాల మహాసభలు మచన్ పల్లి లో నిర్వహించారు ముందుగా మహాసభ సూచికంగా పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు అనంతరం అమరులకు నివాళులు అర్పించి మహాసభలకు వారు ముఖ్య అతిథులు హాజరై మాట్లాడుతూ మండలంలో గత రెండు సంవత్సరాల నుండి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తయిన ఒక్కరికి కూడా పంచలేదని మండిపడ్డారు.తక్షణమే అరులైన పేదలందరికీ డబల్ పేరు మీ ఇల్లు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వి హనుమంతు, నడీల్లా నర్సింలు, భగవంతు, లింగం గౌడ్, శివలీల, దున్న ఖాదర్, బాలకృష్ణయ్య, గౌడ్ బైండ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు 14శాతం రిజర్వేషన్ ఇవ్వాలి: డాక్టర్ పిడమర్తి రవి

మహబూబ్‌నగర్ : ఉమ్మడి జిల్లాలల్లో ఎస్సీ జనాభాలో 90 శాతం ఉన్న మాదిగలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 14 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మాదిగల మేలుకొలుపు యాత్రలో శుక్రవారం మహబూబ్ నగర్ చేరుకున్న యాత్ర పట్టణంలోని పాత పాలమూరు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పిడమర్తి రవి మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఉమ్మడి 10 జిల్లాలలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం వారి జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఉమ్మడి జిల్లాల్లో మాదిగలకు 14శాతం రిజర్వేషన్‌కల్పించాలన్నారు.కార్యక్రమంలో మాదిగ జేఏసీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు బోర్ర సురేష్ పాతూరు కౌన్సిలర్ శ్రీనివాసులు మాదిగ, జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మిట్ట యాదయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీది గోపాలకృష్ణ , ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్ రాష్ట్ర అధ్యక్షులు రాయి కంటి రాందాస్, సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ,మహనీయుల శోభయాత్ర జిల్లా కన్వీనర్ పాతూరు రమేష్ తెలంగాణ దండోరా అధ్యక్షులు మీసాల రాము, మాదిగ జేఏసీ జిల్లా నాయకులు కొత్తపల్లి కృష్ణ, దినేష్,నడ్డి శాంతయ్య, నర్సిములు, బొర్ర నరేష్ దళిత దండు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రమళ్ళ మొగులయ్య, మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బోల్లికొండ వీరేందర్ ఎంహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మాదిగ జేఏసీ ఉమ్మడి జిల్లా వనపర్తి జిల్లా కన్వీనర్ క్రిష్ణయ్య రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ వన్నాడ అంజన్న పాల్గొన్నారు

ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ప్రాథమికవైద్య ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల డాక్టర్లు , సిబ్బంది సమయాపాలన పాటిం చాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం ఆమె వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమా లపై ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, సబ్ సెంటర్ల మెడికల్ ఆఫీసర్లతో వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.పిహెచ్ సిలు ,సబ్ సెంటర్లలో అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు . అన్ని ప్రభుత్వ వైద్యశాలలు, వాటి ఆవరణలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అంతేకాక ఫీవర్ సర్వే ను పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతినెల 1వ తేదీన గ్రామ హెల్త్ ,శానిటేషన్, న్యూట్రిషన్ దినోత్సవం తప్పకుండా నిర్వహించాలని చెప్పారు. పిహెచ్ సిలు, సబ్ సెంటర్లలో సిబ్బంది ,మెడికల్ సామాగ్రి కొరత ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పద్మ తదితరులు ఈ వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

సమ్మె విరమించిన ఆరోగ్య మిత్రలు

నవతెలంగాణ మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవతో గత పది సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఆరోగ్య మిత్రల ప్రధాన డిమాండైనా క్యాడర్ మార్పు (డేటా ఆపరేటర్) ను అంగీకరిస్తూ వేతనాన్ని 15,600 నుండి 19,500 కు పెంచుతూ కీలక నిర్ణయం.మంత్రి దామోదర్ రాజనర్సింహ తీసుకున్న చొరవతో సమ్మె విరమిస్తూ ఆరోగ్య మిత్రలు లేఖ విడుదల చేశారు. ప్రభుత్వం సానుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని ఆరోగ్యం మిత్రలు స్వాగతించారు.యధావిధిగా ఆరోగ్యశ్రీ సేవల విధులలో పాల్గొంటున్నట్టుగా ప్రకటించిన ఆరోగ్య మిత్రలు.మంత్రి దామోదర్ రాజనర్సింహకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ చర్చల్లో తెలంగాణ యూనైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్యశ్రీ ఉద్యోగుల అధ్యక్షుడు గిరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి కుమార్, ఉపాధ్యక్షులు విష్ణు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల నుంచి గిరి ప్రసాద్, ప్రదీప్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామనికి చెందిన మహమ్మద్ సాదిక్ మియ్య కుమార్తె సన పెండ్లికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో ముస్తాఫా, శేఖర్, ఇబ్రహీం, మైనొద్దీన్, శంషు, సిరాజ్, ఖలీల్, మైను, దస్తగిర్, ఖైసార్, షబ్బీర్, ఇమ్రాన్, అభిమన్యు యువసేన నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌ను కలిసిన నవాబ్ పేట పీఏసీఎస్ చైర్మన్



నవతెలంగాణ- నవాబుపేట

నూతనంగా ఎన్నికైన జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిని నవాబ్ పేట పీఏసీఎస్ చైర్మన్ మాడెమోని నర్సింహులు కలిసి పూల బొకె ఇచ్చి శాలువాతో సన్మానించారు.సహకార బ్యాంకు చైర్మన్‌గా భాద్యతలు చేపట్టిన సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు రైతు సంక్షేమం కోసం కలిసి పనిచేద్దామని మాట్లాడారు. సహకార బ్యాంకు ద్వారా రైతులకు వ్యవసాయ సంబంధిత,సబ్సిడీ సంబం ధించిన, రుణాలు సంబంధించిన వివరాలను సేవలో భాగస్వాములు కావాలన్నారు.

నేడు మండల స్థాయి క్రీడలు

నవతెలంగాణ- నవాబుపేట

నవాబ్ పేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రాజు నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆసక్తి ఉన్న విద్యార్థిని విద్యార్థులు వాలీబాల్,కబడ్డీ,ఖో-ఖోక్రీడలలో ఈ పోటీలు నిర్వహించబడును.17సంవత్సరాల,14 సంవత్సరాల విభాగంలోని బాల బాలికలు పాల్గొనవలసి ఉంటుందని సూచించారు.17 సం. విభాగంలో 1-1-2008 తర్వాత 14 సంవత్సరాల విభాగంలో 1-1-2011 తర్వాత పుట్టిన వారు అర్హులు అని మండలంలోని అన్ని యాజమాన్యాలకు సంబంధించిన పాఠశాలలు పాల్గొనాలని మండల విద్యాధికారి రాజు నాయక్ మండల నోడల్ ఆఫీసర్ నాగ్యా నాయక్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై ప్రతి శుక్రవారం జరిగే సంత రోజున ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో ఫ్లై ఓవర్ నిర్మించేందుకు జులై మూడో తేదీన రోడ్డును ఆక్రమించిన వ్యాపార సముదాయాలను నేషనల్ హైవే అథారిటీ ఫ్లై ఓవర్ నిర్మిస్తామని దుకాణాలను తొలగించారు. బాలానగర్ మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే సంతకు గ్రామాల నుండి కొనుగోలుదారులు నిత్యావసర వస్తువుల కోసం సంతకు వస్తారు గతంలో లారీ ఢీకొని ఐదు మంది వృత్తి వాత పడ్డారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా వెల్జెర్ల గ్రామానికి చెందిన రహీనా బేగం 40 సంవత్సరాలు రఫిక్ తన కుమారునితో కలిసి రాజాపూర్ మండలం చుక్కంపేట గ్రామానికి వెళుతుండగా బాలానగర్ బస్టాండ్ కూడలి వద్ద లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తిరుపాలజీ తెలిపారు. రఫిక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని జడ్చర్ల కమిటీ హాల్ కు తెలిపారు.

48 గంటలు నీళ్లు బంద్

మహబూబ్‌నగర్ : 21-09-2024 ఉదయం 6:00 గంటల నుండీ 23-09-2024 ఉదయం 6:00గంటల వరకు మొత్తం 48 గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని మిషన్ భగీరథ గ్రిడ్ అధికారి పుట్ట వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మరికల్ నుండి నారాయణపేట పోయే దారిలో మరికల్ ఊరి చివర మిషన్ భగీరథ పైపులైన్ 4 ప్రదేశాలలో లీకేజీ అవుతున్నందున లీకేజీ అవుతున్న పైపులు తీసి కొత్త పైపులు అమర్చటానికి నీటి సరపరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఇట్టి పని పూర్తి కావడానికి సుమారు 48 గంటలు నీటి సరపరా ఆపివేయడం జరుగుతుంది. దీనివలన మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుండి నీటి సరపరా అయ్యే దేవరకద్ర, నారాయణపేట మరియు మక్తల్ ఆసెంబ్లీ నియోజకర్వార్గాలలోని (దేవర్కద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలు పూర్తిగా మరియు కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, దన్వాడ మండలాలు పాక్షికంగా, మక్తల్ మరియు నారాయణపేట మున్సిపాలిటీలు పూర్తిగా మొత్తం 245 గ్రామాలు మరియు 2 మున్సిపాలిటీలు నీటి సరపరా ఉండదు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులందజేత

నవ తెలంగాణ - పెబ్బేరు



శ్రీ రంగాపురం మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం లబ్ధిదారుల ఇంటి దగ్గరికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. బీరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ ప్రజల వద్దకే పాలన అంటే ప్రజా పాలనలోనే సాధ్యమౌతుందన్నారు. తాటి పాముల గ్రామ లబ్ధిదారులు తరుపున కాంగ్రెస్ నాయకులు ఇందుకు సహకరించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

- పెబ్బేరు మండల కాంగ్రెస్ శ్రేణులు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ భవన్ తరలిన నేతలు

నవ తెలంగాణ - పెబ్బేరు



నూతనంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కాం అధ్యక్షులుగా ఎన్నికయినా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని హైద్రాబాద్ గాంధీ భవన్ లో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో కలిసి,ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.అనంతరం పార్టీ ని ప్రభుత్వాన్ని సమన్వయము చేసి ముందుకు నడిపించాలని ఎమ్మెల్యే నూతన అధ్యక్షున్ని కోరారు.పార్టీ కోసం కష్టపడ్డ వారికే పార్టీ పదవులు ఇవ్వాలన్నారు. స్థానిక ఎన్నికల్లో, అవకాశాలు కల్పించాలన్నారు. దాదాపు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లకార్డులతో రాజీవ్ ఆరోగ్యశ్రీ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌకులో ప్లకార్డులు పట్టుకొని నిరసన చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు,యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీహరి పాల్గొని ప్రసంగించారు. సెప్టెంబర్ 18 నుండి ఆరోగ్య శ్రీ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా వనపర్తిలో ఆరోగ్యశ్రీ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు.ఆరోగ్య మిత్రులకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలనీ, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనం 22, 750 రూపాయలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య మిత్రలకు జీతభత్యాలు ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా ట్రస్టు ద్వారా చెల్లించాలని ,కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలని కోరారు .రాబోయే పిఆర్సి లో కనీస వేతనం 35వేలతో పాటు టీఏ,డీఏ సౌకర్యం కల్పించాలని, షఫ్లింగ్ విధానాన్ని రద్దు చేయాలని, 16 సంవత్సరాల నుండి పీహెచ్సీల్లో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్రులకు తిరిగి పి.హెచ్.సి లో నియమించాలి. ఆరోగ్యశ్రీ కాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని సీనియార్టీ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన ఆరోగ్య శ్రీ ఉద్యోగికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ధర్మ, కృష్ణ, రమాదేవి, అంజనమ్మ మధు తదిత ర ఆరోగ్య మిత్రులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన



నవతెలంగాణ - వనపర్తి రూరల్

రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం ఎయిడ్స్ నియంత్రణ పై జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వైద్యశాఖ అధికారి జయచంద్ర మోహన్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు హాజరై వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటానికి పలు సూచనలిచ్చారు.ప్రవర్తనకు సంబంధించిన విషయాలను వారు వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలన్నారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత సాధించాలని, జీవితంలో లక్ష్యంతో పనిచేయాలన్నారు. కౌమార దశలో విద్యార్థుల్లో అనేక ఉద్వే గాలు ఉంటాయని వాటిని నియంత్రిస్తూ జీవితంలో స్థిర పడటానికి ప్రయ త్నం చేయాలన్నారు. నేటి ఈ చదివే రేపటి తరానికి ముఖ్య కారణం అవుతుందని చదువుతో అన్నింటిని సాధించవచ్చునని వారన్నారు.అనంతరం పాఠశాలలో పోస్టర్ మేళాకామ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 83 పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు కౌమారదశ చిత్రలేఖన పోటీల నిర్వహించి పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి జడ్పీహచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల సాయి వరుణ్ ,రెండో బహుమతి జడ్పీహచ్ఎస్ కంచిరావుపల్లికి చెందిన ఎం శ్రీను బహుమతులు అందుకున్నారు. అనంతరం విద్యార్థులకు పార్టీ సి పేషన్ సర్టిఫికెట్ను ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త ఎం మహా నంది జిల్లా సైన్స్ అధికారి ఎం శ్రీనివాసులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమాదేవి జీవశాస్త్ర ఫోరం సభ్యులు సాయిచందర్ రెడ్డి మల్లేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

రక్తదాన శిబిరం విజయవంతం



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం అయినట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆత్మకూర్ పట్టణంలోని నూర్ మజీద్ ప్రాంగణంలో ఈద్ మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం లో పట్టణ యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ..మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఆత్మకూరు పట్టణ యువకులు స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. శిబిరంలో రక్తదానం చేసిన 10 గురు రక్తదాతలకు అభినందించారు .ఈ కార్యక్రమ ంలో జిల్లా రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు హైమద్ బిన్ అమీర్ , మత పెద్దలు అమీర్ , మోషన్, షబ్బీర్ ,అబ్దుల్ కలీం ,మౌలానా అబ్దుల్ , అలీమ్, నవీద్ , మహమూద్ ,జావిద్, ఇమ్రాన్ ,రియాజ్ ,ఫిరోజ్ ,అఖిల్ ,యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

ఆత్మకూర్ : పట్టణంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం మరియు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలలో భాగంగా పట్టణంలోని మూడో వార్డు నందు ఇటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలో కాలువలను శుభ్రం చేయడం, నిలువ నీటిని పారదోలడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం మరియు ఇంటింటికి తిరిగి తడి చెత్త ,పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు, వార్డు కౌన్సిలర్ అశ్విని కుమార్, ఆర్పీలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు, సెలక్షన్స్

వనపర్తి : సెప్టెంబర్ 22వ తేదీన వనపర్తి జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు, సెలక్షన్స్ వనపర్తి పట్టణంలోని యాదవ సంఘం హాల్లో నిర్వహించబడతాయని జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ జి సురేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు 22వ తేదీ నాడు ఉదయము 9 గంటలకు మీ పాఠశాల ఒరిజినల్ బోనఫైడ్ సర్టిఫికెట్ తో హాజరై తైక్వాండో మాస్టర్ వెంకటేష్ ను, ఇతర వివరాల కోసం ఫోన్ నెంబర్ 9848821682ను సంప్రదించాలని సూచించారు.

భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి



నవ తెలంగాణ - వనపర్తి

పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలు, రిజర్వాయర్ పనులకు ఇరిగేషన్ శాఖకు అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో భూసేకరణ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో భూసేకరణ పై సమీక్ష నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఎంతవరకు అమలు అయ్యింది అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. బంద్రాయపాకుల, కానాయపల్లి పునరావాస కేంద్రాల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. పునరావాస కేంద్రాలకు తరలించడానికి అవసరమైన స్థలాన్ని సేకరించి లబ్ధిదారులకు కేటాయించాలని సూచించారు. గణపసముద్రం రిజర్వాయర్ కు సేకరించాల్సిన స్థలానికి అవార్డు పాస్ చేయాలని సూచించారు. తెల్లారాళ్ళ పల్లి, బొల్లారం, శాపూర్, మామిడిమాడా, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పెగ్మార్క్ చేసిన భూమికి త్వరగా అవార్డులు సిద్ధం చేయాలని ఆదేశించారు. వనపర్తి పట్టణ బాహ్య వలయం రోడ్డుకు అవసరమైన భూసేకరణ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా పిఎన్. పాస్ చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ పద్మావతి, ఇరిగేషన్ ఎస్. ఈ కేశవరావు, ఈ.ఈ మధుసూదన్, డి.ఈ లు, తహసిల్దార్ కిషన్ నాయక్, ఏడీ సర్వే ల్యాండ్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల బాలికల వసతి గృహాన్ని త్వరగా పూర్తి చేయాలి



మెడికల్ కళాశాల బాలికల వసతి గృహ భవనాన్ని అక్టోబర్ ఒకటి వరకు పూర్తి చేసి అప్పగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం మర్రికుంట శివారులో నూతనంగా నిర్మిస్తున్న వైద్య కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. అక్టోబర్ నెలలో విద్యార్థులు రాబోతున్నందున ఒకటో తేది నాటికి బాలికల వసతి గృహం భవనాన్ని సకల సౌకర్యాలతో కూడినది అప్పగించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.పనులు దాదాపు పూర్తి అయ్యాయని, ఫ్యాన్లు, ప్లంబింగ్ పనులు నడుస్తున్నాయని గదువులోపల వసతి గృహం వరకు అప్పగిస్తామని, తరగతి గదులు, మిగతా భవనాన్ని డిసెంబర్ చివరి నాటికి అపియాగించే విధంగా పనులు చేపడతామని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారు. అంతకుముందు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో ఉన్న వసతి గృహ భవనాన్ని పరిశీలించారు.వసతి గృహ భవనానికి అవసరమైన మరమ్మతులు త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని రోడ్లు భవనాలు శాఖ డి. ఈ ను ఆదేశించారు. భవనం మరమ్మతులు పూర్తి అయితే భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురావచ్చని తెలిపారు.వసతి గృహం ముందు భాగం, పరిసర ప్రాంతం అంతా శుభ్రం చేయించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ డి. ఈ సీతారామ స్వామి, ఎ. ఈ, వనపర్తి డి.టి. మధు, కాంట్రాక్టరు కలక్టర్ వెంట ఉన్నారు.



ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

వానాకాలం వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలక్టర్ క్యాంపు కార్యాలయంలో వరి కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు. ఈసారి సన్నరకం వడ్లకు ప్రభుత్వం ద్వారా క్వింటాలుకు రూ.500 అదనంగా ఇస్తున్నందున జిల్లాలో భారీగా ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు.జిల్లాలో నవంబర్ మొదటి వారం నుంచి కోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి గ్రామ పంచాయతీలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఐ.కే.పి, ప్యాక్స్, మేప్మా వారికి కొనుగోలు కేంద్రాలు కేటాయించాలని సూచించారు.నాణ్యమైన వడ్లు తీసుకోవడంతో పాటు దొడ్డు రకం, సన్న రకం వేరు వేరుగా చేసుకోగలిగే విధంగా కొనుగోలు కేంద్రాల్లో పని చేసే సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వాలని వ్యవసాయ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు.ప్రతి మండల రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో వడ్ల నుండి చెత్త, తాలు వేరు చేసేవిధంగా ఫ్యాన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా వరి రకం పరిశీలించేందుకు మైక్రో మీటర్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మార్కెట్ శాఖ దగ్గర ఉన్న తూకం యంత్రాలను తూనికలు కొలతల శాఖ అధికారి ద్వారా తనిఖీ చేయించి ధృవీకరణ పత్రం తీసుకోవాలని సూచించారు.తేమ కొలిచే యంత్రాలను సైతం తనిఖీ చేయించి అవి సరిగ్గా పని చేస్తున్నాయా లేవా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైన మేరకు గన్ని బ్యాగులు, తాడ్పాలిన్ లు సమకూర్చుకోవాలని సూచించారు. అదనపు కలక్టర్ రెవెన్యూ యం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై ఇర్ఫాన్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తూనికలు కొలతల అధికారి తదితరులు పాల్గొన్నారు.

పట్టాలకు పొజిషన్ చూపించాలి : సీపీఐ(ఎం)



ఆత్మకూర్ : ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చిన వారం దరికీ పొజిషన్ చూపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. ఆత్మకూరు పట్టణం లో శుక్రవారం మధ్యాహ్నం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పట్టణంలోని పేదలందరికీ ఇదివరకు ఇచ్చిన ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చిన వారందరికీ పొజిషన్ చూపించాలని పట్టణంలోని ఏం జి గార్డెన్ నుంచి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ర్యాలీ వచ్చి కార్యాయం ముందు ధర్నా చేశారు. అనంతరం మండల డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) వన పర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్.జిల్లా సీనియర్ నాయ కులు ఎండి మహమూద్ మండల కార్యదర్శి ఎస్.రాజు. అజయ్, బుచ్చన్నలు మాట్లాడుతూ..పట్టణం లోని 30/10,2008.లో సర్వే నెంబర్, 281/2.నుంచి 288/2.వరకు 16ఏక రాలు 1200 మంది లబ్ధిదా రులకు ఒక్కొక్కరికి 70 చదరపు గజాల చొప్పున పట్టాలు పంపిణీ చేసి అంతటితో చేతులు దులుపుకున్నారని విమర్శించారు.పట్టాలిచ్చిన స్థలాన్ని చదును చేసి హద్దురాళ్ల ను ఏర్పాటు చేసి లబ్ధిదారులందరికీ పొజిషన్ చూపించాలని డిమాండ్ చేశారు.గతంలో మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి హాయంలో ఆత్మకూర్ తహసీల్దార్ కార్యాలయం నందు సభను ఏర్పాటు చేసి లబ్ధిదారు లందరికీ పట్టాల పంపిణీ చేసిన అధికారులు పొజిషన్ చూయించడంలో విఫలమయ్యారని దుయబట్టారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో. ఎండి ఇస్మాయిల్ రాములు,వెంకటేష్, తిరుపతి, గాయసుద్దీన్, శ్రీను.సాయులు పాల్గొన్నారు.

22న తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ ఎన్నికలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఈనెల 22న తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ ఎన్నికలు మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్వహిస్తున్నట్లు గణేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 26 ఎన్నికలను జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికల, ఆదివారం నాడు జిల్లా కౌన్సిల్ సమావేశం కూడా నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర బాడి సభ్యులందరూ హాజరవుతున్నారని రాష్ట్ర అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రాజా గంగారెడ్డి ట్రెజరర్ తుకారం వస్తున్నారని గద్వాల అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రతాపరెడ్డి లో హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా



నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు అనుబంధం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలో వనపర్తి మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా మున్సిపల్ కమిషనర్కి, మున్సిపల్ చైర్మన్ పి .మహేష్కి రాష్ట్ర వ్యాప్త డిమాండ్లు 12 వాటితో కూడిన ఒక వినతిపత్రం, వనపర్తి మున్సిపల్ స్థానిక కార్మికుల సమస్యలు ఒక వినతిపత్రం వేరువేరుగా అందజేశారు. వనపర్తి మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న సమ స్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు.మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఆలోపు కనీస వేతనం 26,000 అమలు చేయాలని ,కేటగిరి వారిగా వేతనాలు చెల్లించాలని ,ప్రతి నెల 5వ తేదీ లోగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

వనపర్తిలో ఈఎస్ఐ దవాఖానా వెంటనే ప్రారంభించాలన్నారు.60 సంవత్స రాలు దాటిన వారి పిల్లల పేర్లు వెంటనే నమోదు చేసు కోవాలని ,వాహనాలన్నిటికీ ఇన్సూరెన్స్ కట్టాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే మున్సిపాలిటీ అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు. మున్సిపల్ కార్మికులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, చైర్మన్ గారు మాట్లాడుతూ వెంటనే వాహనాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని ,బట్టలు చెప్పులు నూనెలు పనిముట్లు వెంటనే చెల్లిస్తామని, 60 ఏళ్లు దాటిన వారి పేర్లు వారి పిల్లలను పేర్లను వెంటనే నమోదు చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం. చంద్రయ్య, సానిటరీ వర్కర్స్ పట్టణ గౌరవాధ్యక్షులు గడ్డం కురుమయ్య, సానిటరీ అధ్యక్షులు లాల్, కార్యదర్శి గోపాల్ ,వాటర్ వర్కర్స్ అధ్యక్షులు నరేష్ గౌడ్, కార్యదర్శి శాంతయ్య , సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, నాయకులు బాలు, వెంకటమ్మ శాంతమ్మ, సురేందర్, మూర్తి ,రాములు, సుజాత, గోపాలమ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- కార్యాలయం వద్ద ధర్నాలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు

నవ తెలంగాణ - పెబ్బేర్



మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు అన్నారు. శుక్రవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు అనుబంధం) పెబ్బేరు మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా జరిగింది. ఈ ధర్నా సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కి రాష్ట్ర వ్యాప్త డిమాండ్లు 12 వాటితో కూడిన ఒక వినతిపత్రం, మున్సిపల్ కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది. మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు పాల్గొని ప్రసంగిస్తూ మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఆలోపు కనీస వేతనం 26,000 అమలు చేయాలని ,కేటగిరి వారిగా వేతనాలు చెల్లించాలని ప్రతి నెల 5వ తేదీ లోగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వనపర్తి లో ఈ ఎస్ ఐ దవాఖానా వెంటనే ప్రారంభించాలని ,60 సంవత్సరాలు దాటిన వారి పిల్లల పేర్లు వెంటనే నమోదు చేసుకోవాలని ,వాహనాలన్నిటికీ ఇన్సూరెన్స్ కట్టాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే మున్సిపాలిటీ అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు. మున్సిపల్ కార్మికులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జి రాములు సిఐటియు నాయకులు మన్యం రాములు ,మున్సిపల్ యూనియన్ నాయకులు బాలు, రాజు ,గంగన్న బక్కన్న ,కృష్ణ ,నాగరాజు ,భాగ్యమ్మ ,తిరుపతమ్మ, నరసమ్మ లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు



ఆత్మకూర్ :అమరచింత పట్టణంలో శుక్రవారం తెలం గాణ గాయకుడు తెలంగాణ గెద్ద ంగుల సంస్థ మాజీ చైర్మన్ కీర్తిశేషులు వేద సాయిచంద్ జన్మదిన పురస్కరిం చుకొని పట్టణంలోని శ్రీ దేశాయి మురళీధర్ రెడ్డి ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ మక్బుల్, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు తోకలి రమేష్, రజిని సాయి చందు యువసేన ఆమంచిత అధ్యక్షులు డిసి రాజశేఖర్ ,మహంకాళి చంద్రశేఖర్ ,కే అరుణ్ ,నాని, సాకలి వెంకటేష్, కుమ్మరి వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
శనివారం | సెప్టెంబర్ 21, 2024 | www.navatelangana.com

రాజీ పడితే.. రాజమార్గం

• జిల్లా జడ్జ్ రమేష్ బాబు



నవతెలంగాణ-కందనూలు

పట్టింపులతో తాతల కాలం నుంచి పోలీసు కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ నష్టపోతున్న కక్షిదారులకు జాతీయ లోక్ అదాలత్ రాజీమార్గం ద్వారా న్యాయస్థానం మంచి అవకాశాన్ని కల్పించిందని న్యాయవాదులు కూడా పంథాలను పక్కన పెట్టి లోక్ అదాలత్ ద్వారా కక్షిదార్ల మధ్య రాజీ కుదిర్చే విధంగా ప్రయత్నించాలని జిల్లా జడ్జ్ రమేష్ బాబు పిలుపునిచ్చారు. ఈనెల 28న జిల్లా న్యాయస్థాన ఆవరణలో నిర్వహించే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం బార్ అశోషియాసషన్ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 6 పర్యాయాలు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించగా జిల్లాలోని కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ కోర్టు పరిధిలో మొత్తంగా 56,452 కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కారించామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నాగర్‌కర్నూల్ జిల్లా 9వ ర్యాంకులో ఉందని 28న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెద్ద మొత్తంలో కేసులు పరిష్కరించేలా న్యాయవాదులందరూ కృషి చేయాలన్నారు. సివిల్, క్రిమినల్, భార్యాభర్తల మధ్య గొడవలు, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ చలాన్ వంటి వాటిని కూడా లోక్ అదాలత్ ద్వారా పరిష్కారానికి అవకాశముందన్నారు. కోర్టు సమయం కంటే ముందే ప్రతిరోజు ఉదయం లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేస్తున్నామని రాజీ మార్గంలో పరిష్కరించుకునేందుకు కక్షి దారులు నేరుగా కోర్టును కూడా సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమైన తీర్పులకు సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. వారితోపాటు న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి, జడ్జి సబిత, మౌనిక, బార్ కౌన్సిల్ అధ్యక్షులు రాధాకృష్ణ రాజశేఖర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-కల్వకుర్తి

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎన్‌పీఆర్‌డీ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతం డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వికలాంగుల సంఘం సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు రూ.6వేలు పెన్షన్ ఇస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలు దాటిన ఇప్పటివరకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. పురుష వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పి మాట తప్పారని, 2016 వికలాంగుల రక్షణ చట్టం అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ ఆచరణలో పెట్టలేదన్నారు. వికలాంగుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో అనేక పథకాలు ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వచ్చేనెల 4న తెలంగాణ వికలాంగుల సంక్షేమ సంఘం నాల్గవ మహాసభలు హైదరాబాద్‌లో జరుగుతాయని తెలిపారు. వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు సాయిబాబు, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న రక్తదాత రాజు



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న కొల్లాపూర్‌కు చెందిన రాధకు అత్యవసరంగా ఏ-పాజిటివ్ ప్లేట్‌లెట్స్ అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా యూత్ సమన్వయకర్త కుమార్‌ను సంప్రదించారు. కుమార్ పిలుపు మేరకు జిల్లా కేంద్రానికి చెందిన బైక్ మెకానిక్ రాజు మానవతా దృక్పథంతో వెంటనే ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ రక్తనిధి కేంద్రంలో ఎస్‌డీపీ ద్వారా ప్లేట్‌లెట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రక్తదాత బైక్ మెకానిక్ రాజు ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తుంటాడన్నారు. నేడు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావాల్సిన ప్లేట్‌లెట్స్‌ను అందజేసిన రాజు, నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రస్తుత సమాజంలో కుటుంబ సభ్యులే రక్తదానానికి ముందుకు రావడం లేదని, అలాంటిది ఏ సంబంధం లేకపోయినా తోటి వారి ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న మెకానిక్ రాజును రెడ్‌క్రాస్ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ రెడ్‌క్రాస్ కన్వీనర్ కుమార్, బ్లడ్ డొనేషన్ కన్వీనర్ రాజు కుమార్, ల్యాబ్ టెక్నీషియన్‌లు అంజనేయులు, రాజు సిబ్బంది పాల్గొన్నారు.

బాలుడు అదృశ్యం.. తల్లిదండ్రులకు అప్పగింత



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన సంతోష్ అనే బాలుడు శుక్రవారం ఉదయం 8గంటల ప్రాంతంలో అదృశ్యమయ్యాడు. సంతోష్ మండల పరిధిలోని రాఘయిపల్లి గెట్ సమీపంలోని శ్రీ చైతన్య పాఠశాలలో 6 తరగతి చదువుతున్నాడు. ఉదయం 8:20 నిమిషాల ప్రాంతంలో పాఠశాలకు వెళ్తున్నానని తల్లిదండ్రులకు ఇంటి వద్ద చెప్పి బయలుదేరి వెళ్లాడు. సంతోష్ పాఠశాలకు రాకపోవడంతో పాఠశాల నిర్వాహకులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. దీంతో తల్లిదండ్రులు గ్రామంలో బంధువుల ఇండ్ల వద్ద ఎక్కడ వెతికిన ఆచూకీ లేకపోవడంతో వెల్దండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి గ్రామంలోని సీసీ కెమెరాల ఆధారంగా పరిశీలించగా వ్యవసాయ పొలానికి వెళ్లి తిరిగి గ్రామానికి చేరుకుని గ్రామంలోని పాడుబడిన ఇంట్లో దాక్కున్నట్లు గుర్తించారు. పాడుబడిన ఇంట్లో నుంచి బాలుడిని తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. పాఠశాలకు వెళ్లాలనే భయంతోనే బాలుడు ఇంటి నుంచి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై కురుమూర్తి, క్రైమ్ బ్రాంచ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, నాగరాజు ఉన్నారు.

పీఆర్‌టీయూ మండల కమిటి ఎన్నిక

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో గురువారం పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పీఆర్‌టీయూ మండల కమిటి ఎన్నికలు ఏకగ్రీవంగా కాకుండా ఓట్ల పద్ధతిన ఎన్నుకున్నట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో పీఆర్‌టీయూ మండల అధ్యక్షులుగా బాబురావు, ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ, కార్యదర్శిగా శేఖర్, ఉపాధ్యక్షురాలుగా లలిత, మహిళ కార్యదర్శిగా వనిత కుమారి, మండల అసోసియేట్ అధ్యక్షులుగా శివకుమార్ ఓట్ల పద్ధతిన ఎన్నుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర రావు, శ్రీనివాస్ రెడ్డి, సాయి ప్రకాష్, పరమేష్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణపై విస్తృత ప్రచారం

నవతెలంగాణ-కందనూలు




జిల్లా కలెక్టరేట్ ఆవరణలో శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి.స్వరాజ్యలక్ష్మి హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ, నియంత్రణపై కళాజాత అవగాహన కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధి వ్యాప్తి, నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇందులో భాగంగా కళాజాత కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నమన్నారు. శుక్రవారం నుంచి అక్టోబర్ 31 వరకు గ్రామాలు, పట్టణాలలో కళాజాత బృందంచే ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, ఆరోగ్య ఉప కేంద్రాలలో హెచ్ఐవి స్క్రీనింగ్ రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల పట్టణాల పాఠశాలలు, కళాశాలలో కల విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రవికుమార్, డీపీఎం రేనయ్య, సీపీఎం రమేష్, కలెక్టరేట్‌లోని ఇతర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఊసే లేదు

• మరో 15 రోజుల్లో చేతికి రానున్న పంట

నవతెలంగాణ-అచ్చంపేట



వానాకాలంలో సాగుచేసిన మొక్కజొన్న పంటలు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కొన్ని ప్రాంతాలలో ప్రకృతి వర్షాల కారణంగా తీవ్రంగా నష్టం జరిగింది. ఎకరాకు 20 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా వర్షాల ప్రభావం కారణంగా 10 క్వింటాళ్లకు పడిపోయినట్లు రైతులు చెబుతున్నారు. ఆశించి న దానికంటే దిగుబడి సగం పైగా పడిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.2,500 కల్పించినప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు గురించి ప్రస్తావించడం లేదు. తప్పని సరి పరిస్థితులలో మార్కెట్ యార్డులో కమిషన్ ఏజెంట్లకు అమ్ముకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం మొక్కజొన్న పొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని రైతులు భావిస్తున్నారు. నాగర్‌కర్నూలు జిల్లాలో 20 మండలాలు 461 గ్రామ పంచాయతీల పరిధిలో 39 వేల710 ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేశారు. మరో 15 రోజుల్లో మొక్కజొన్న పంట రైతుల చేతికి రానుంది ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి సానుకూల ప్రకటన చేయలేదు మొక్కజొన్న కేంద్రాల ఊసే ఎత్తకపోవడంతో రైతులలో సందిగ్ధం నెలకొంది. మార్క్‌ఫెడ్ నుంచి కూడా పంట కొనుగోళ్లకు ఎలాంటి ప్రణాళికలు చేయడం లేదు. ఇప్పటికే కొన్ని గ్రామాలలో స్థానిక వ్యాపారులు రైతుల నుంచి మొక్కజొన్న పంటను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. పంట చేతికొచ్చే సమయంలో కురిసిన వర్షాలకు నష్టపోయారు మళ్లీ వ్యాపారులు మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేయడం వల్ల మరింత నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వ నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు..

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలు రాలేదు. వచ్చే అక్టోబర్ నెలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

– చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, నాగర్ కర్నూలు జిల్లా.

వరుసగా వర్షం వల్ల దిగుబడి తగ్గుతుంది..



పంట చేతికి వచ్చే సమయంలో వరుసగా భారీ వర్షాలు వచ్చాయి. మొక్కజొన్న చేను ఎర్రగా మారింది. ఆశించిన స్థాయిలో దిగుబడి రావడం లేదు. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు ప్రయోజనం ఉంటుంది.

– మల్లయ్య, రైతు, జప్తి సదగోడు.

రైతులకు రైతు భరోసా వెంటనే ఇవ్వాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-వంగూరు

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రైతు భరోసా ప్రతి రైతుకు రూ.7,500 ఇస్తానని హామీ ఇచ్చిందని, వాటిని వెంటనే రైతుల ఖాతాలలో వేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రంగాపూర్ గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ మహాసభకు ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఒక సీజన్ రైతు భరోసాను వేయలేదన్నారు. రైతు భరోసా లేకపోవడంతో రైతులు వానకాలం వ్యవసాయానికి ఇబ్బందులు పడ్డారన్నారు. ఏఈఓలతో సర్వే చేసి సాగు చేస్తున్న భూమికి మాత్రమే రైతు భరోసా ఇస్తామని మాటలు చెప్పుకుంటూ కాలం వెళ్లబుచ్చుతున్నదన్నారు. రుణమాఫీ విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మభ్యపెట్టి ప్రయత్నం చేస్తున్నదన్నారు. అనేక కారణాలు చూపుతూ రైతులను మోసం చేస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సరైన బడ్జెట్ రుణమాఫీకి కేటాయించలేదన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేయడంలో కూడా విఫలం చెందిందన్నారు. ఏఈఓలకు దరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిందని, అలా అనేకమంది రైతులు దరఖాస్తు చేసుకున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, మండల కార్యదర్శి బాలస్వామి, మాజీ సర్పంచ్ ఝూన్సీ, జగన్, రామస్వామి, రాములు, సత్యనారాయణ, భీమ్రాజ్, బాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.





కోడేరు : రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలకు అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అదేవిధంగా బస్టాండ్ కూడలిలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు, మండల ప్రజలున్నారు.

నీరు, భూమి యాజమాన్యంపై శిక్షణ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని నందివడ్డెమాను రైతు వేదికలో నీరు, భూమి యజమాన్యం శిక్షణ, పరిశోధన సంస్థ/ వాలంతరి/ హైదరాబాదు నుంచి వచ్చి రైతులకు శిక్షణ ఇచ్చారు. సేద్యం బిందు, స్ప్రింక్లర్ల సేద్యం గురించి రైతులకు అవగాహన సుబ్బారావు (DGM netafilm) వారు శిక్షణ ఇచ్చారు. యాసంగి పంట ప్రణాళిక వరి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంట సాగు ప్రభాకర్ రెడ్డి (KVK) ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పాలెం రైతులకు వివరించారు. వర్షాధారిత ప్రాంతంలో నేలలు, నీటి సంరక్షణ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయంలో పంట, నేల యజమాన్యం, బీజామృతం, జీవామృతం, మల్చింగ్, పంచ కావ్యం, ఎగ్ సెల్ ఎరువు తయారీ, ఉపయోగాలు అన్నపూర్ణ, వ్యవసాయ అధికారి వాలంతరి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వాసు సహాయ వ్యవసాయ సంచాలకు నాగర్‌ర్నూల్ పూర్ణచంద్రారెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకు, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం, మండల వ్యవసాయ అధికారి నీతిరెడ్డి బిజినపల్లి, వ్యవసాయ విస్తరణ అధికారి వడ్డేమాన్, రైతు సోదరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

• మున్సిపల్ కమిషనర్ బి.నరేష్ బాబు

నవతెలంగాణ-కందనూలు

ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.నరేష్‌బాబు ప్రజలను కోరారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని రకాల చర్యలు తీసుకునేందుకు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించడం తోపాటు దోమలను చంపే మందులను పిచికారి చేస్తున్నామన్నారు. అనంతరం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ సలాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఊరుకొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు స్వచ్ఛత పాటించాలని.. పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎంపీడీవో ఈ.కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిగానిపల్లి, మాధారం గ్రామాలను ఎంపీడీవోతో పాటు మండల పరిషత్ సిబ్బంది సందర్శించి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఫ్రైడే.. డ్రై డే.. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సంబంధిత పంచాయతీ కార్యదర్శులను గ్రామాల్లోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఉపాధి హామీ పనుల్లో 7 రిజిస్టర్లు అప్‌డేట్ చేసినందుకు గాను ఎంపీడీవో అభినందించారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి రామచంద్రయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలున్నారు.

రాష్ట్రస్థాయిలో కందనులు క్రీడాకారులు సత్తా



నవతెలంగాణ-కందనూలు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో కందనూరు క్రీడాకారులు సత్తాచాటారని అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ సోలపోగుల స్వాములు అన్నారు. ఈనెల 19, 20 తేదీలలో హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ సింథటిక్ ట్రాక్‌లో జరిగిన సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో జిల్లా క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచారు. షాట్ పుట్ (అండర్-20) విభాగంలో ఎన్.బుచ్చమ్మ స్వర్ణ పతకం, డిస్కస్‌లో విభాగంలో రజత పతకం,గడ్డం రాజేశ్వరి (అండర్-20) 3000 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకం, కట్రావత్ శ్రీను (అండర్-20) 1500 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణపతకం సాధించారు.

సాయిచందు స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

• మాజీ గిడ్డంగుల చైర్మన్ వేద రజిని

నవతెలంగాణ-ఊరుకొండ

తెలంగాణ సాధనలో కీలకపాత్ర పోషించిన.. తెలంగాణ ఉద్యమ గాయకుడు, మాజీ గిడ్డంగుల చైర్మన్ వేద సాయిచందు ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని మాజీ గిడ్డంగుల చైర్మన్ వేద రజిని అన్నారు. శుక్రవారం ఉద్యమ కెరటం వేద సాయిచంద్ జయంతిని పరిష్కరించుకొని మండల కేంద్రంలోని స్టేజి వద్ద మాజీ సర్పంచ్, నవభారతి అసోసియేషన్ అధ్యక్షులు మ్యాకల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన సాయిచందు జయంతికి సాయిచందు సతీమణి వేద రజిని ముఖ్య అతిథి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తనదైన వినూత్న శైలిలో ఉద్యమ పాటలు.. ఉద్యమాలు.. ప్రజలను ఉత్తేజపరిచే ఉద్యమ పాటలు పాడి ఎంతోమంది ప్రజల హృదయాల్లో చెదిరిపోని ముద్ర వేసుకున్న వేద సాయిచందు ఉద్యమ కెరటమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, నవభారతి అసోసియేషన్ అధ్యక్షులు మ్యాకల శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు, మాజీ గిడ్డంగుల శాఖ మాజీ చైర్మన్ సాయిచందు జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ



సందర్భంగా సాయిచందు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ సర్పంచ్ బాలస్వామి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ లింగం ముదిరాజ్, నాయకులు జంగిలి ఆనంద్, పోలే అశోక్, హనుమంతు నాయక్, అమర్ సింగ్ నాయక్, కొండల్ యాదవ్, పోలే చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా

• మార్కెట్ చైర్మన్ అంతటి రజిత

నవతెలంగాణ-అచ్చంపేట



నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలోని రైతుల సమస్యల పరిష్కా రానికి తన వంతు కృషి చేస్తానని అచ్చం పేట మార్కెట్ చైర్మన్ అంతటి రజిత అన్నారు. తనపై నమ్మకంతో మార్కెట్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమ కోసం ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత గల ప్రతి రైతుకు అందే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. పంటలు విక్రయించడానికి వచ్చిన రైతులకు మార్కెట్ యార్డులో కనీస వసతులు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. రైతులు నష్ట పోకుండా ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు పంటలు కొనుగోలు చేసే విధంగా చూస్తామన్నారు.

బంజారా భాష గోర్ బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలి

• లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్

నవతెలంగాణ-కందనూలు



బంజారా భాష గోర్ బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం లంబాడి హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి అయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో గోర్ బోలిని మాట్లాడే 14 కోట్ల బంజారా భాష అయిన గోర్ బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలన్నారు. అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే గిరిజన హామీలను అమలు చేస్తామని ప్రకటించారు. చేవెళ్ళ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, మ్యానిఫెస్టోల్లో 16 రకాల వాగ్దానాలను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమక్షంలో చేవేళ్ల డిక్లరేషన్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి గిరిజనులు గణనీయంగా ఉన్న 45 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించారు. తొమ్మిది నెలలు అయినా అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. హామీల అమలు ఆలస్యం కావడం వల్ల గిరిజనులకు తీవ్ర-నష్టం జరిగే ప్రమాదముందన్నారు. గిరిజన సంక్షేమ శాఖ రాజ్యాంగబద్ధ అధికారాలు కలిగి ఉన్నది. 5వ షెడ్యూల్ ప్రాంతంతోపాటు గిరిజనులకు అనేక హక్కులు, చట్టాలు అమల్లో ఉన్నాయన్నారు. గిరిజన ఎమ్మెల్యేలతో కూడిన గిరిజన సలహా మండలిని, గిరిజనులకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండాల్సిన గిరిజన శాఖామంత్రిని ఇప్పటివరకు నియమించలేదన్నారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి చిన్ని కృష్ణ నాయక్, రాష్ట్ర కార్యదర్శి ఇస్లావత్ చందర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి నాయక్, అమ్‌గోట్ లక్ష్మణ్ నాయక్, మాన్య నాయక్, కిషన్ నాయక్, సత్యం నాయక్, పాల్గొన్నారు.

దుకాణ సముదాయంలో భారీ అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న దుకాణ సముదాయంలో శుక్రవారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఉదయం 11గంటల ప్రాంతంలో ఒక్కసారిగా దుకాణంలోంచి మంటలు ఎగిసిపోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన చెందారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకొని మంటలను ఆర్పేశారు. ఈ ప్రమాదంలో మూడు దుకాణాలు దగ్ధం అయినట్లు సమాచారం. ఎంత ఆస్తి నష్టం జరిగిందనే అంశాలు తెలియాల్సి ఉంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. దుకాణ సముదాయాలకు సంబంధించిన గోదాములు ఇక్కడ ఏర్పాటు చేసుకున్నారు. ఈ గోదాములలో పలు పైపులు తదితర సామాగ్రి విలువ ఉంచారు. ఈ ప్రమాదంలో ప్లాస్టిక్ పైపులు దగ్ధం అయినట్లు తెలిపారు.

నిధుల మంజూరుకు మంత్రిని కలిసిన కౌన్సిలర్

కొల్లాపూర్ రూరల్ : మండల పరిధిలోని చుక్కాయిపల్లి గ్రామ అభివృద్ధిలో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావుని గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి 3వ కౌన్సిలర్ మాచుపల్లి బాలస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డు మెంబర్ మధుగం లక్ష్మయ్య యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని కల్లంబండ నుంచి సింగోటం చౌరస్తా వరకు గల రైతుల పొలాలకు వెళ్ళే రహదారిని ఆర్ అండ్ బీ ద్వారా నూతన రోడ్డు వెయ్యాలని, అదేవిధంగా గ్రామంలోని డీ2, డీ3 కాలువ మరమ్మత్తు పనులు చెయ్యాలని, దానితో పాటు మరికొన్ని గ్రామ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకపోయారు. స్పందించిన మంత్రి అన్ని సమస్యలను వీలైనంత తొందర్లోనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో దాసరి కృష్ణ కుమార్, గోవిందు, గోద అంజి, చెన్నయ్య, వెంకటేష్, గడ్డం సురేష్, జెట్టి శివాజీ తదితరులున్నారు.



ఒక వార్డు ఓటర్లను.. మరో వార్డు ఓటర్లుగా మార్చడం సరికాదు

• కాంగ్రెస్ మండల అధ్యక్షులు తగిలి కృష్ణయ్య

పెద్దకొత్తపల్లి : నూతన ఓటర్ లిస్టులో ఒక వార్డులో ఉన్న ఓటర్లను మరో వార్డులోకి మార్చడం సరికాదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు తగిలి కృష్ణయ్య అన్నారు. శుక్రవారం ఆయనతో పాటు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మారడు యాదగిరి, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎంపీడీవో నాగేంద్రంకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొందరు గ్రామపంచాయతీ కార్యదర్శిని భయభ్రాంతులకు గురి చేసి 8వ వార్డు ఓటర్లను 9వ వార్డులో చేశారన్నారు.మరికల్ గ్రామంలోని 8వ వార్డులో ఉన్న ఓటర్లను 8వ వార్డులోనే ఉంచాలని కోరారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మరికల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మారేడు నారాయణ, నాయకులు ఇమాన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం..

నవతెలంగాణ-వెల్దండ

మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కార్తీక్ కుమార్‌ను శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్ నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీను నాయక్, జయరాం నాయక్, రఘు నాయక్, దేశ్యా నాయక్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
నారాయణపేట
శనివారం | సెప్టెంబర్ 21, 2024 | www.navatelangana.com

రెండు రోజులు ..
మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

నవతెలంగాణ - నారాయణపేట

నేటి నుంచి రెండు రోజులపాటు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ కార్య నిర్వాహక అధికారి వెంకట్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరికల్ నుంచి నారాయణపేటకు వెళ్లే దారిలో మరికల్ ఊరి చివర మిషన్ భగీరతో పైప్ లైన్ నాలుగు ప్రదేశాలలో లీకేజీ అవుతున్నందున లీకేజీ పైపులు తీసి కొత్త పైపులు అమరచటానికి నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరి ంచాలని కోరారు. కొత్త పైప్ లైన్ వేయడానికి దాదాపు 48 గంటల సమయం పడుతుందని పేర్కొన్నారు. మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుంచి నీటి సరఫరా అయ్యే దేవరకద్ర నారాయణపేట మక్తల్ అసెంబ్లీ నియోజక వర్గం 245 గ్రామాలకు రెండు మున్సిపాలిటీలకు నీటి సరఫరా జరగదని తెలిపారు. మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుంచి నీటి సరపరా అయ్యే దేవరకద్ర, నారాయణపేట, మక్తల్ ఆసెంబ్లీ నియోజకర్వార్గాలలోని (దేవర్కద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలు పూర్తిగా కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, దన్వాడ మండలాలు పాక్షికంగా, మక్తల్ , నారాయణపేట మున్సిపాలిటీలు పూర్తిగా మొత్తం 245 గ్రామాలకు రెండు మున్సిపాలిటీలకు నీటి సరఫరా జరగదని తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



నవ తెలంగాణ - నారాయణపేట

విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బందికి శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రఘు రామయ్యగౌడ్ మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గణేష్ నిమజ్జనోత్సవ సమయంలో మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు చేసిన సేవలను కొనియాడారు. పట్టణంలో శుభ్రత పరిశుభ్రత నిర్వహించారని, నిమజ్జనం రోజు అనంతరం జిల్లా కేంద్రంలో పారిశుధ్య కార్మికులు పట్టణంను శుభ్ర పరిచారని, వారు చేసిన పనులు చూసి సన్మానిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయ కులు మిర్చి వెంకటయ్య, మెయిల్‌గిరి, సందీప్, రెడ్డి, సిద్ధి వెంకట్రాములు, సానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

డ్రైనేజీలు, రోడ్లు, నీటి..
సమస్యలను పరిష్కరించాలి : కాలనీవాసులు



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలోని వెంకటరమణ కాలనీలో ఇండ్ల దగ్గర మురుగు నీరు చేరడం వలన దోమలు, ఈగలు వాలి చిన్నపిల్లలకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, అలాగే వర్ష కాలం వచ్చిందంటే వర్షపు నీరు చేరి గుంతలు పడడం, నీరు ఆగడం వలన చిన్నారులు, పెద్దలు కాలనీ రోడ్లపై నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో చాలా రోజుల నుంచి తాగడానికి మిషన్ భగీరథ నీళ్లు కూడా రావడం లేదని, బోరు కూడా పాడైందని పలు సమస్యలు ఉన్నాయని, వెంటనే వెంకటరమణ కాలనీకి డ్రైనేజీ, మంచినీరు, రోడ్ల సమస్యలపై స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి, మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే స్పందించి మున్సిపల్ కమిషనర్‌కు రేఫర్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ రెడ్డి, ప్యాట వెంకటేష్,కుర్వ మల్లేష్, శ్రీధర్, సాయి, రఘు,వడ్వాట్ శ్రీనివాస్, మహమూద్,కురువ వెంకటేష్, మోసిన్ , పవన్‌కుమార్, సంతోష్, నర్సింలు, కురువపాండు , వెంకటరమణ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిని
కలిసిన ఎన్ఎస్‌యుఐ నాయకులు అఫ్రోజ్



నవ తెలంగాణ - ఊట్కూర్

ఎన్ ఎస్ యు ఐ ఢిల్లీ యూనివర్సిటీ ఎన్నికల సందర్భంగా ఢిల్లీలోని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బీ వీ శ్రీనివాస్‌ను ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని ఎన్ ఎస్ యు ఐ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండీ అఫ్రోజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రేడియం స్టిక్కర్‌ల ఏర్పాటు



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో రోడ్డు ప్రమాద నివారణ గురించి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు... వాహనదారుల అవగాహన నిమిత్తం మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించడం జరిగిందని చిత్తనూరు ఎక్స్ రోడ్, హైవే నుంచి తీలేరు గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గం, లాల్ కోట ఎక్స్ రోడ్డు ల దగ్గర మరికల్ హైవే పెట్రోలింగ్ పోలీసులు బారికెట్స్‌కి రేడియం స్టిక్కర్స్ వేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాత్రి సమయంలో ప్రధాన రహదారులపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయని వాటిని నివారించడానికి బ్రారికెట్స్ తో పాటు వాటికి రేడియం స్టిక్కర్స్ వేయడం జరిగిందని తెలిపారు. వాహనదారులు రాష్ డ్రైవింగ్ చేయరాదు అని తక్కువ వేగంతో ప్రయా ణించి, ముఖ్యంగా రోడ్లపై ఏర్పాటు చేసే సైన్ బోర్డ్స్ ను గుర్తించి డ్రైవింగ్ చేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సురక్షితంగా వాహనాల నడిపి తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైవే పెట్రోలింగ్ అధికారులు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, హెచ్‌జీ రవీందర్ నాయక్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గురుకులం విద్యార్థులు

నవ తెలంగాణ - ధన్వాడ



ఈ నెల 21 నుంచి 23 వరకు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ సిరిసిల్ల లో జరిగే 10వ రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్బాల్ పోటీలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తరపున పాల్గొ నుటకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో ఇంటర్మీడియట్ చదువుతున్న లోకేష్ ,ప్రవీణ్, విష్ణులు ఎంపిక య్యారని ఫిజికల్ డైరెక్టర్ కోచ్ డా. రామ్మోహన్ గౌడ్ తెలిపారు. వీరి ఎంపికల పట్ల ప్రిన్సిపాల్ రాజారాం , వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాంబయ్య నాయక్ , పీ ఈ టీ సుగుణాకర్ , ఉపాధ్యాయులు , విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ - నారాయణపేట

విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ నారాయణపేట మండలంలోని కొల్లంపల్లి ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా 3 వ తరగతి విద్యార్థులచే తెలుగు వాచకం చదివించారు. విద్యార్థుల లెస్సన్ ప్లాన్‌లను పరిశీలించారు. స్టాఫ్ రిజిస్టర్, విద్యార్థుల హాజరు శాతాన్ని చూశారు. అక్కడే కొనసాగుతున్న అంగన్‌వాడీ 1 కేంద్రానికి వెళ్లి శ్యామ్ మ్యామ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని 6వ తరగతి గదికి వెళ్లి శనివారం జరిగే పేరెంట్స్ మీటింగ్ కు తల్లి దండ్రులను తప్పకుండా తీసుకు రావాలని విద్యార్థులకు సూచించారు. శుక్ర, శనివారాల్లో జరిగే స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ లో ఏమి మాట్లాడుకున్నారనే విషయాన్ని విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. తరగతి గదిలో వెనక ఉన్న విద్యార్థులను ముందుకు, ముందు ఉన్న విద్యార్థులను వెనకకు మార్పులు చేర్పులు చేయాలన్నారు. గత సంవత్సరం పదో తరగతిలో 94 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారని, ఈ సారి 100 శాతం ఉత్తీర్ణత రావాలన్నారు. ప్రతి రోజు పాఠశాలకు వస్తేనే హాజరు శాతం పెరుగు తుందని, తద్వారా ఫలితాలు కూడా మెరుగు పడతాయని కలెక్టర్ అన్నారు. పదవ తరగతి లో ప్రతి ఒక్కరూ 9.5 జీపీఏ సాధించాలన్నారు. జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న ఈ పాఠశాలకు మళ్లీ ఒకసారి వస్తానని కలెక్టర్ తెలిపారు. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని, తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ కొల్లంపల్లి మహిళలు ఖాళీ కడవలు తీసుకొని జెడ్పీ పాఠశాలలో ఉన్న కలెక్టర్ సిక్తా పట్నాయక్ వద్దకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. స్పందించిన కలెక్టర్ వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.





చిన్నపిల్లల ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించండి : సీఐటీయూ

నవ తెలంగాణ - నారాయణపేట

ప్రభుత్వ చిన్న పిల్లల ఆసుపత్రి సమస్యలకు నిలయంగా మారిందని వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మమ్మద్ అలీ, ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. అంతకు ముందు చిన్న పిల్లల హాస్పిటల్ ని సందర్శించి రోగులుఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. రోగుల తల్లిదండ్రులతో సంప్రదించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.రోజుకు 250 నుండి 300 మం ది చిన్నపిల్లలు ఔట్ పేషెంట్స్ హాస్పిటల్‌కు వస్తా రని కేవలం ముగ్గురు డాక్టర్లు మాత్రమే ఉన్నందువలన రోగులకు సత్వరమే వైద్యం అందడంలో జాప్యం జరుగుతోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలకు వైద్యం అందిస్తున్న కాంటినర్లలో ఏ ఒక్క ఫ్యాను నడవడం లేదన్నారు. ఒకే బెడ్ మీద ముగ్గురు రోగులకు వైద్యం అందిస్తున్నారని అన్నారు. మురుగునీటి కాలువలు సరిగా లేవని, మరుగుదొడ్ల సమస్య తో రోగుల వెనకాల వచ్చిన వారి కుటుంబీకులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు.సీజనల్ జ్వరాలతో పిల్లలు హాస్పటల్కొ స్తే వారికి తగిన వైద్యం అందాలంటే 12 గంటలు పడుతోందని అన్నారు. సత్వర వైద్యం అందాలంటే డాక్టర్ల సంఖ్యను పెంచాలని, సరిపడ మందులు సిరంజీలు కూడా అందడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కే.కాశప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయ కులు బాలకృష్ణ ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, భాను తదితరులు పాల్గొన్నారు.



జమిలికి సహకరించండి..

- కేంద్ర ప్రభుత్వ మాజీ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్

నవతెలంగాణ - నారాయణపేట



దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి దేశ హితం కోసం జమీలి ఎన్నికలకు విపక్షాలు, అన్ని వర్గాల ప్రజలు రాద్ధాంతం చేయకుండా సహకరించాలని కేంద్ర ప్రభుత్వ మాజీ సహాయ నయాయవాది జీ.రఘువీర్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గత రెండు దశాబ్దాలుగా అనేకసార్లు మన రాష్ట్రంలో ఎమ్మెల్యే ఎలక్షన్లతోపాటు ఒకసారి ఎంపీ ఎలక్షన్లు మరెన్నో సార్లు స్థానిక సం స్థల ఎన్నికలు ఒకటి తరువాత ఒకటి వెంట వెంటనే జరగడం వల్ల దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పై చాలా భారం తగ్గించడం మన అనుభవంలోకి వచ్చిన విషయం ఎవరు కాదనలేరనీ అన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి యా కూ టమీ పక్షాలు అధికారపక్షంపై గుడ్డి వ్యతిరేకతతో జమిలి ఎన్నికలను నిరా కరించి దేశఆర్థిక వ్యవస్థపై భారం వేయరరాదని అది ప్రజల పైనే పడు తుం దన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. ఒకసారి ఎన్నికలు అయితే ఒక్కో ఎన్ని కకు కోట్లాది ధనభారం మాత్రమే కాకుండా సిబ్బంది బాధలు అభివృద్ధి కార్యక్రమాలపై సమయం ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దాని వల్ల ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఏదో ఒక రూపంలో ఏదో ఒక ఎన్నికలు జరగడం వల్ల నిర్వహించవలసిన అధికార వ్యవస్థ మొత్తం భారం అంతా ఎన్నికల నిర్వహణపై పడి అభివృద్ధి కుంటుపడుతుందని పేర్కొన్నారు. ఆ దృష్ట్యా మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిషన్ చేసిన అనేక విలువైన సూచనల ఆధారంగా అవసరమైతే జరపవలసిన రాజ్యాంగ సవరణలకు పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ తో సహా అన్ని పక్షాలు సహకరించి మొన్న కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన తీర్మానానికి మద్దతు తెలిపి చట్ట రూపంలో తీసుకు వచ్చి జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు, దేశ ఆర్థిక వ్యవస్థపై భారం తగ్గించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం ఉచిత వైద్యం శిబిరం నిర్వహించారు. స్వచ్ఛత హి సేవ 2024 సం. లో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని డీఎంహెచ్ఓ డా. కే. సౌభాగ్య లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సునీత హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహారావు సగరి, డాక్టర్ మన్సూర్ అహ్మద్ పారిశుద్ధ్య కార్మికులకు, మున్సిపల్ ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయిరాం, డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, ఏఎన్ఎం,లు ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నవ తెలంగాణ - మరికల్

ముదిరాజ్‌లు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మరికల మండల కేంద్రంలో నంది ఫం క్షన్ హాల్లో నారాయణపేట, మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు, డైరెక్టర్లుగా నియమి ంపబడ్డ ముదిరాజ్ ముద్దుబిడ్డలకు ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు ఎర్రశేఖర్ హాజరయ్యారు.ఈ విషయమై మక్తల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలో బీసీ కులాలలో అత్యధిక జనాభా గల కులం ముదిరాజులని అన్నారు. ముదిరాజ్‌లు అన్ని రంగాలలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ. ప్రయ త్నించాలని కోరారు. తన గెలుపునకు ముదిరాజ్‌లు అందరు కూడా ఏకతాటిపై నడిచి గెలిపించారని మరోసారి గుర్తు చేశారు. గతంలో మనకు బీసీడీ నుంచి బీసీ ఏ వచ్చేదాకా పోరాటం కొనసాగించాలని, మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు మంత్రి పదవి కావాలా? బీసీ- డీ నుంచి బీసీ - ఏ కావాలా? అని అడిగితే నాకు మంత్రి పదవి వద్దు మా ముదిరాజ్‌లకు బీసీ ఏ కావాలని కోరుకునే వారిలో నేను ముందుంటానని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్‌లు కలిసికట్టుగా ఉంటూ మంచి మంచి పదవులు దక్కించుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మరికల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కానుగంటి నారా య ణ, మరికల్ పట్టణ అధ్యక్షులు, శేఖర్, జింగిడి అంజి, మాజీ వార్డు సభ్యులు జంగిడి శ్రీనివా సులు, రవి కిరణ్, ధన్వాడ మండల అధ్యక్షులు నరహరి ముది రాజ్, మహబూబ్‌నగర్ జిల్లా ముదిరాజ్ అధ్యక్షులు కిషోర్, వివిధ మండలాల అధ్యక్షులు, మరికల్ మండల ముదిరాజ్ నాయకులు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డాక్టర్ భవానీ

నవ తెలంగాణ - ఊట్కూర్

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ భవాని అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రమైన ఊట్కూర్‌లో ఇంటింటి సందర్శన చేస్తూ పరిసరాల పరిశుభ్రతపై వైద్యాధికారులు అవగాహన కల్పించారు. బహిర్గత సంతాన ఉత్పత్తి ప్రదేశాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా ఆయిల్ బాల్స్ ను వేయించారు. అలాగే ఇంటిలో నిల్వ ఉన్న నీటిలో టీమోఫాస్ మందు చల్లించారు. అనంతరం డాక్టర్ భవానీ, ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ నీటి నిల్వ పాత్రలలో వారం రోజుల కంటే మించి ఎప్పుడు నిల్వ ఉంచుకోవద్దని ప్రతి వారం నిల్వ నీటిని పారబోసి కడిగి ఆరబెట్టిన తర్వాత కొత్త నీటిని నింపుకోవడం వల్ల దోమల ఉత్పత్తిని నివారించిన వాళ్లమవుతామని అన్నారు. దీంతో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా లాంటి ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి మనం రక్షించ గలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు నర్సింలు, ఆరోగ్య కార్యకర్త గోవిందమ్మ, ఆశా కార్యకర్తలు - బాలమణి, పద్మ ,పుష్ప ,రేణుక అదే విధంగా మండల ఎంపీ ఓ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు బ్రీడింగ్ చెక్కర్ కార్తీక్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ కుంటిమారి లక్ష్మణ్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మృతదేహానికి పార్టీ జెండాతో, పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి, అంత్యక్రియలకు అయ్యే ఖర్చును పార్టీ తరుపున తాము భరిస్తామని చెప్పి వారి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విఘ్నేశ్వర్ రెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి స్థానిక మాజీ ఎంపీటీసీ శివరామరాజు, కాంగ్రెస్ నాయకులు కుర్షిద్ సహాబ్, మల్లేపల్లి అశోక్ , చందాపురం రవి కుమార్, ఓబులాపూర్ వెంకటేష్ గౌడ్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు , అభిమానులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గొర్రెలు మృతి

నవ తెలంగాణ - ఊట్కూర్



రోడ్డు ప్రమాదంలో ఓ బ్లాపూర్ గ్రామానికి చెందిన 154 పైగా గొర్రెలు మృతి చెందిన సంఘటన కర్ణాటక ఎర్ర మెరుసు ఫ్లై ఓవర్ వద్ద చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన విరాలు ప్రకారం.. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని ఓ బ్లా పూర్ గ్రామానికి చెందిన అనంతమ్మ గండే మల్లేష్, పూజారి సీనప్ప చెందిన గొర్లు మేపడానికి కర్ణాటకలో తీసుకుని వెళ్లారు. కర్ణాటకలోని ఎర్ర మెరుసు ఫ్లైఓవర్ దగ్గర దాదాపు 154 గొర్రెలపై ప్రైవేట్ సంస్థకు చెందిన బస్సు ఢీకొనడంతో గొర్రెల యజమానులు లబోదిబో మంటూ మొత్తుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి హడావుడిగా సంఘటన స్థలానికి చేరుకొని గొర్రెల యజమానులను ఓదార్చి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అక్కడికి ప్రభుత్వంతో మాట్లాడి తప్పకుండా గొర్రెల యజమానులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. నష్టపోయిన గొర్రెల కాపరులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



గొర్రెల కాపరులను ఆదుకోవాలి..

ఓ బ్లా పూర్ గ్రామానికి చెందిన గొర్రెల కు ప్రవేట్ వాహనం ఢీకొని 154 గొర్రెలు మృతి చెందడం పట్ల చాలా విచారకరమని భారతీయ కిసాన్ సంగ్ నారాయణపేట జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మరణించిన గొర్రెల యజమానులకు ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని వారికి న్యాయం చేయాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతి



ఊట్కూర్ : మండలం కేంద్రమైన ఊట్కూర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంటి మారి లక్ష్మన్న శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయ కులు , కార్యకర్తలు, అభిమానులు , గ్రామ పెద్దలు సంతాపం వ్యక్తం చేశారు. సీనియర్ నాయ కులు మృతి చెందటం పట్ల కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని నాయకులు పేర్కొన్నారు.

పూడికతీత పనుల పరిశీలన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల
జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం, అమృత్ సరోవర్ ప్రాజెక్టు కింద చేపట్టిన పూడికతీత పనులను జిల్లా అదనపు కలెక్టర్ టీ. నర్సింగ్‌రావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంలో చేపట్టిన అమృత్ సరోవర్ ప్రాజెక్టు కింద జిల్లాలలోని 10 మండలాలకు మొత్తం 69 చెరువులకు పూడికతీత పనులకు గాను 44 చెరువులలో పూడికతీత పనులు పూర్తి చేయడం జరిగినదని, మిగిలిన 25 చెరువుల పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. గట్టు మండలంలో 13 చెరువులకు గాను 6 పూర్తి కాగా 7 పురోగతిలో ఉన్నాయని,అలాగే కేటీ దొడ్డి 11 చెరువులకు గాను 7 పూర్తి కాగా 4 పురోగతిలో ఉన్న ట్లు, ధరూర్ మండలంలో 8 మంజూరు కాగా 8 పూర్తయినట్లు, గద్వాల్ మండలంలోని తొమ్మిది చెరువుల గాను 7 పూర్తి కాగా 2 పురోగతిలో ఉన్నట్లు, మల్దకల్ మండలంలోని 7 చెరువుల గాను 3 పూర్తి అయినట్లు 4 పురోగతిలో ఉన్నట్లు, ఇటిక్యాల మండలంలో 3 మంజూరు కాగా 2 పూర్తయి నట్లు 1 పురోగతిలో ఉన్నట్లు, రాజోలి మండలంలో 1 మంజూరు కాగా 1 పూర్తయినట్లు,ఐజ మండలంలో 13 కు 8 పూర్తయినట్లు 5 పురోగతిలో ఉన్నట్లు, అలంపూర్ మండలానికి 2 కు 1 పూర్తయినట్లు 1 పురోగతిలో ఉన్నట్లు, ఉండవెల్లి మండలంలో 2 కు 1 పూర్తయినట్లు 1 పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. పూడికతీత పనులు పూర్తయిన చెరువులలో నీరు సమృద్ధిగా ఉందని, ఇటీవల వర్షాల వల్ల భూగర్భ జలాలు పెరిగాయని చెరువుల కింద తరి పంటలు వేసు కుంటున్నారని రైతుల్లో ఆనందం రావడం శుభ పరిణామం అని పేర్కొన్నారు.

గ్రామాల్లో రోజువారి కార్యక్రమాలు..
విధిగా నిర్వహించాలి : జెడ్పీ సీఈవో



నవతెలంగాణ - గట్టు
శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జెడ్పీ సీఈవో కాంతమ్మ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిరోజు చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ నిర్వహణ , చెత్త నుంచి ఎరువు తయారీ పనులు నిరంతరాయంగా జరగాలన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు ప్రతిరోజు షెడ్యూల్ ప్రకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య ,ఎంపీవో రవికుమార్ , స్పెషల్ ఆఫీసర్లు , పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

'బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఉండాలి'

నవతెలంగాణ - గట్టు
ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ సేవల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్ ఆంజనేయులు అన్నారు.శుక్రవారం రిజర్వ్ బ్యాంకు ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంకు సహకారంతో మండలంలోని చాగదోన గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాం కింగ్ సేవలను ఉపయోగించుకోవాలని, నగదు రహిత లావాదేవీలను నిర్వహి ంచే టపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డిపాజిట్ ఖాతాలు కల్గి ఉండ డంతో అదనపు ప్రయోజనాలు, ఫిర్యాదు పరిష్కారం, వయో వృదులకు బ్యాం కింగ్ కల్పించిన సదుపాయాలు వంటి అంశాలపై అవగాహన కల్పిం చారు. ఆర్థిక మోసాల పట్ల జాగ్రత్తగా ఉండలని సూచించారు. ఈ కార్యక మంలో విశ్వనాథ్ సీ ఎఫ్ ఎల్ కౌన్సిలర్ శివకృష్ణ, సీసీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌కు వినతి



జోగులాంబ గద్వాల:
అయిజ నుంచి బలిగెర మీదుగా ఎరగెర వరకు ఒక సెటిల్ బస్ నడపాలని కోరుతూ అఖిలపక్షం నాయకులు డిపో మేనే జర్‌కు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పూర్వం కర్నూల్ డిపో నుంచి అయిజ మీదుగా రాయచూర్ బస్సులు ఎన్నో నడిచేవని, తెలంగాణ వచ్చిన తర్వాత బస్సులు బంద్ అయ్యాయని పేర్కొన్నారు. గద్వాల డిపో నుంచి రాయచూరు బస్సులు ఉన్నాయి. ఐజ మీదుగా రాయచూర్ కు బస్సులు లేవనే విషయం మీకు తెలి సిందే. ఐజ నుంచి మంత్రాలయం వరకు ఒక్క బస్సు మాత్రమే ఉండటంతో దాదాపు 15 గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వినతిలో పేర్కొన్నారు. రాయచూరు నుంచి మంత్రాలయం, ఆదోని తదితర ప్రాంతాల నుంచి గట్టు మండలం అనేక ప్రాంతాల ప్రజలు, విద్యార్థులు తెలంగాణ బస్సు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బస్సు సౌకర్యం కల్పింస్తే ఈ రూట్లో సంకాపురం, ఈడిగోని పల్లి, తుమ్మలపల్లి, మిట్టదొడ్డి, చాగదోన, చిన్నోనిపల్లి, ముచ్చోనిపల్లి, ఇందువాసి, బలిగెర, మాచర్ల,బోయిలగూడెం, చమన్ ఖాన్ దొడ్డి, గొర్లఖాన్ దొడ్డి, గట్టు లాంటి గ్రామాలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, సీపీఐ ఆంజనే యులు, దండోరా అంజనేయులు, హనుమంతు, గట్టు ఎమ్మార్పీఎస్ మండలం అధ్యక్షులు బలిగెర ఏసన్న మాదిగ, బుడగ జంగం రాధాకృష్ణ, బాలరంగడు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు
అయిజ నుంచి రాయచూరు వరకు బస్సు నడపాలని కొమ్ముల ప్రవీణ్ రాజ్, నీల నరసింహులు ఆధ్వర్యంలో శుక్రవారం గద్వాల ఆర్టీసీ డిపో మేనేజర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయిజ టు రాయచూరుకి బస్సులు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉన్నా కూడా ఐజ టు బల్గేరా వరకు ప్రయాణాలు చేస్తున్న మహిళలకు పల్లె వెలుగు బస్సులు లేనందువలన చార్జీలు పెట్టుకొని ప్రయాణాలు చేస్తున్నారని పేర్కొన్నారు . విద్యార్థులకు సరైన టైమ్ కి బస్సులు లేక లేకపోవడంతో సమయానికి స్కూల్స్,కాలేజీలకి వెళ్లలేకపోతున్నట్లు తెలిపారు. తక్షణమే అయిజ టు రాయచూరు వరకు బస్సులను నడిపి ప్రయాణికులు, విద్యార్థులకు ప్రయాణించడానికి వీలు కల్పించాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వపథకాలను ..
సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

నవతెలంగాణ - మల్దకల్
కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో భాగంగా టైలరింగ్ కింద దరఖాస్తులు చేసుకున్న వారికి ట్రైనింగ్ సెంటర్ లో 7 రోజులు ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి ఎస్‌వీఎం డిగ్రీ కాలేజ్ సమీపంలోని ట్రైనింగ్ సెంటర్లో సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద ప్రయోజనాలను పొందేందుకు రుణ గ్రహీతలకు డిజిటల్ ఐడీ పీఎం విశ్వకర్మ డిజిటల్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ కాలంలో రుణగ్రహీతలకు రూ.15,000 వరకు టూల్ కిట్ ప్రోత్సహకం అంది స్తుందని అన్నారు.వృత్తి శిక్షణ కేంద్రంలో 7రోజుల ప్రాథమిక శిక్షణ పూర్త యిన తర్వాత రోజుకు రూ.500 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. లక్ష రూపా యలు లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్కరికీ రూ. 30 వేలు, సగం వడ్డీ , ట్రైనింగ్ ఖర్చు, టూల్ కిట్టు రూ.15 వేలు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. 18 రకాల చేతివృత్తులు కార్పెంటర్, కమ్మరి, గోల్డ్ స్మిత్, కుమ్మరి, మేస్త్రీలు, చాప ,చీపుర్లు, తదితర పనిచేసే వారికి ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ పథకం ఎంతో ఉప యోగప డుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు, అసెంబ్లీ పోటీచేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి, కౌన్సిలర్ రజక జయశ్రీ, బీజేపీ సీనియర్ నాయకులు రజక నర్సింహులు, ఓబీసీ ఉపాధ్యక్షుడు డబ్బిలేటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల
గద్వాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కాంట్రాక్ట్ పద్ధతిన Obstetrics and Gynecology (OBG) స్పెషాలిటీ తో అసోసియేట్ ప్రొఫెసర్లు - 2, అసిస్టెంట్ ప్రొఫెసర్లు - 3 సీనియర్ రెసిడెంట్లు - 3 పోస్ట్ లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ బీ.ఎం. సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటర్వ్యూలు నేరుగా ఈ నెల 23 నుంచి 25 వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా First Come - First appointment పద్ధతిన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. కాంట్రాక్టు పద్ధతిన ఎంపికైన అభ్యర్థులు 31.03.2025 వరకు పనిచేయాల్సి ఉంటుందని, ఇంటర్వ్యూలు మెడికల్ సూపరింటెండెంట్, మె డికల్ హాస్పిటల్, గద్వాలలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు gadwal.telangana.gov.in వెబ్సైట్‌లో జతచేసిన నోటిఫికేషన్ ప్రకారం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

పునరావాసకేంద్రాల్లో పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల
పునరావాస కేంద్రాలలో పెండింగ్ పనులను త్వరత గతిన పూర్తి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం, ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో పునరావాసం, పునరావాస కేంద్రాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పునరావాస కేంద్రాలలో త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలని, చిన్నోనిపల్లి, నాగర్ దొడ్డి గ్రామాల నిర్వాసితులను ఆర్ ఆర్ సెంటర్లకు వెంటనే తరలించాలన్నారు. బాధిత కుటుంబాలకు భూములను కేటాయించి, ప్లాట్లు, భవనాలు, పునరావాసం కోసం షిఫ్టింగ్ చార్జీలు, శ్రమ చార్జీలు, రోడ్లు, తాగునీరు, విద్యుత్తు తదితర మౌలిక సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నెట్టెంపాడు ప్రాజెక్ట్ పరిధిలో గట్టు మండలంలోని ఆలూరు గ్రామంలో భూమి స్వాధీనం, ప్రహరీ నిర్మాణం వంటి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, చిన్నోనిపల్లి గ్రామంలో అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాల, విద్యుత్ వంటి పనులను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ర్యాలంపాడు గ్రామంలో అన్ని పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. జూరాల ప్రాజెక్ట్ పరిధిలో ధరూర్ మండలంలోని నాగర్ దొడ్డి గ్రామంలో విద్యుత్, అంతర్గత రహదారులు, గ్రామ పంచాయతీ, ప్రాథమిక పాఠశాల వంటి పనులను త్వరగా పూర్తి చేయాలని, తహసీల్దార్‌లు ఫీల్డ్ విజిట్లు చేసి పనుల పురోగతిని పరిశీలించాలన్నారు. రేవులపల్లి, గర్లపాడు, ఉప్పేర్ గ్రామాలలో ఏవైనా పనులు పెండింగ్ ఉంటే, వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస రావు, ఆర్డీవో రామచందర్, ఇరిగేషన్ ఇంజనీర్ రహీముద్దీన్, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరమేశ్వరి, తహసీల్దార్ సరితారాణి , డిప్యూటీ తహసీల్దార్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మల్లమ్మకుంట నిర్మాణానికి మార్గదర్శకాలు..

వడ్డేపల్లి మండలంలోని తనగల గ్రామంలో నిర్మించవలసిన మల్లమ్మ కుంట రిజర్వాయర్ ప్రదేశాన్ని కలెక్టర్ బీ.ఎం సంతోష్ శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం అవసరమైన స్థలంలో ప్రభుత్వ భూమి ఎంత ఉంది.. పట్టా భూమి ఎంత ఉందన్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మల్లమ్మ కుంట రిజర్వాయర్ మ్యాప్‌ను సమీక్షించి నీటి పంపిణీ మార్గాలు, ప్రత్యేకంగా తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ద్వారా పంపింగ్ స్టేషన్ల స్థానం, వాటి సామర్థ్యం, రిజర్వాయర్‌కు నీటి ప్రవాహం, సహజ అవరోధాలు, బండ్ నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యం వంటి అన్ని కీలక అంశాలను విశ్లేషించి, ఆ విషయా లను అమలు చేయడానికి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలను అందించారు. ప్రాజెక్టు నిర్మాణం వేగంగా, సమర్థవంతంగా పూర్తయ్యేలా క్రమ పద్ధతిలో ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. రిజర్వాయర్ నిర్మాణం కోసం భూమి సేకరణ, పంపింగ్ స్టేషన్లు, బండ్ నిర్మాణం పద్ధతులను పకడ్బందీగా అమలు చేయాలని, సర్వే వివరాలు సక్రమంగా నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులు భూమికి బదులుగా భూమి ఇవ్వాలని కోరగా వారికి న్యాయం చేసే విధంగా సరైన పరిహారం అందించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈ.ఈ. విజయ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ జోషి , అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం..

కలెక్టర్ చాంబర్‌లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ మహేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ బీ.ఎం. సంతోష్ (08) మంది నిర్బంధ కార్మికులకు విముక్తి కల్పించి వారి జీవనోపాధికి తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికీ రూ. 30 వేల చొప్పున చెక్కు రూపంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గద్వాల మండలం వీరాపురం గ్రామంలోని ఇటుక బట్టిలో(08) మంది కార్మికులను నిర్బంధించి వారితో బలవంతంగా పనులు చేయించుకుంటు ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిసిన వెంటనే వారిని విముక్తి కల్పించి వారి జీవనోపాధి కొరకు తక్షణ ఆర్థిక సాయం అందజేశారు.







మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



నవతెలంగాణ - మల్దకల్ /ధరూర్/గట్టు
మహిళల సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మల్దకల్, ధరూర్, గట్టు మండలకేంద్రాలలో శుక్రవారం మహాలక్ష్మి పథ కంలో భాగంగా రూ.500లకు గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై మాట్లాడారు. మల్దకల్ మండలం సంబంధించిన గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్ పత్రాలు 4402 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా మహిళలకు అందజేసినట్లు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సులు ప్రవేశపెట్టినట్లు తెలిపారు.అలాగే రాష్ట్ర వ్యాప్తంగా రూ.500లకు గ్యాస్ సిలిండర్ పంపిణీని ప్రారంభించడం జరిగిందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సి లిండర్‌ను రూ.1100లకు అందిస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ సిలిండర్ సబ్సిడీ డబ్బులు 48 గంటల్లో మీ బ్యాంకు ఖాతాలో జమ కావడం జరుగుతుందని తెలి పారు. ప్రతి గ్రామంలో కూడా సెక్రెటరీ నాయకులు తిరిగి ఇంటింటికీ ప్రొసీడింగ్ కాగితాలు అందిం చనున్నట్లు తెలిపారు. దసరా పండుగ కానుక పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అంద జేస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ సిలిండర్ల ప్రొసీడింగ్ పత్రం రాని మహిళలు అధైర్య పడకండి అందరికీ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజాపాలనలో నమోదు చేసుకొని వారికీ ప్రభుత్వం మరొసారి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అలాగే కె.టీ దొడ్డి మండలం సంబంధించిన గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్ పత్రాలను 4739మంది లబ్ధిదారులకు అందజేశారు. అలాగే ధరూర్ మండలం సంబం ధించిన మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్ పత్రాను 6182 మంది లబ్ధిదారులకు అందజేశారు. గట్టు మండలం సంబంధించిన గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్ పత్రాలను 8006 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురువ హనుమంతు, పీఏసీఎస్ చైర్మన్ లు తి మ్మారెడ్డి, వెంకటేష్, మాజీ ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ విష్ణు, నాయకులు మధుసూదన్ రెడ్డి, సీతారాం రెడ్డి, సత్య రెడ్డి, విక్రమ్ సింహరెడ్డి, అజయ్, వీరన్న, నరసిం హారెడ్డి, రమేష్ రెడ్డి, వెంకటన్న, వెంకటేశ్వర్ రెడ్డి, నవీన్ రెడ్డి, ఆంజనేయులు, యాకోబు, లక్ష్మన్న, మోహన్‌గౌడ్, నర్సింహులు, రామాంజనేయులు, బ జారి, ఆనంద్ గౌడ్, రాములు , ఆలీ, సురేష్ , రాజు, నరేందర్ మధు నాయకి, భాస్కర్ గౌడ్, జీవన్ రెడ్డి, జయరాం, శివ రెడ్డి, యువ నాయకులు సంతోష్, మధుసూదన్ రెడ్డి పరశురాముడు, తిమ్మరాజు, మహేష్, జెడ్పీసీఈఓ, తహసీల్దార్ సరిత రాణి, మాజీ జెడ్పీటీసీలు రాజశేఖర్ పద్మా వెంకటేశ్వర రెడ్డి, వైఎస్‌లు ఎంపీపీ రామకృష్ణ నాయుడు , సుదర్శన్ రెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, డి.ఆర్ విజయ్ , శేఖర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, నవీన్ రెడ్డి, విజయ్ ఆంజనేయులు, రఘు వర్ధన్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి,భాస్కర్ రెడ్డి, యుగంధర్, గౌడ్, శివరాంరెడ్డి రంగస్వామి, శ్రీరాములు, గోపీ చంద్ర శేఖర్ , తిక్క, ఖాజా, , తిమ్మప్ప, గోవింద్ రెడ్డి, ఆంజనేయులు, గోవిందు, శేఖర్, వీరేష్ , శేఖర్ రెడ్డి పవన్ రెడ్డి, ఖాసీం, అధికారులు, నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల - నవతెలంగాణ

ఎబిసీసీ సెక్రెటరీ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు.. జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం కొండెరు గ్రామంలో శుక్రవారం మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోమనాద్రి పోతురాజు ,సిరాజ్, జాకీర్,కె.బీచుపల్లి, తిమ్మప్ప గౌడ్, మెస్త్రి బీసన్న, మంద యోహాను,పబుల్ రాజు,జి. వెంకటేష్, గ్రామ లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గబ్బిలాలకు నిలయంగా 100 పడకల ఆసుపత్రి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల
జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య శుక్రవారం అలంపూర్ చౌరస్తాలోని వంద పడకల ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ అక్కడున్న పరిస్థితులను తెలుసుకొని తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. వంద పడకల ఆసుపత్రిలో పరికరాలు లేక బెడ్స్ లేక బూత్ బంగ్లా గా మారిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించారనే అక్కస్తో వంద పడకల ఆసుపత్రిని బూత్ బంగ్లాగా కాంగ్రెస్ ప్రభుత్వం మార్చి ందన్నారు. అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందక ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొందన్నారు. 100 పడకల ఆస్పత్రిలో గదులు దుమ్ము ధూళి చెత్తతో నిండిపోయిందని, పై పెచ్చులు రాలి పడుతున్నాయని, పరిసరాలు సర్కార్ చెట్ల కంపతో నిండిపోయిందన్నారు. వంద పడకల ఆసుపత్రిలో ఇంతవరకు ఎటువంటి ఈక్విప్మెంట్ ను తీసుకురాలేదన్నారు. బెడ్స్, కుర్చీలు, ఆక్సిజన్ సరఫరా చేసే పైపులు లేకపోవడంతో పాటు ట్యాబ్ లో నీళు రావడం లేదన్నారు. ఇంతవరకు డాక్టర్స్‌ని, నర్సింగ్ స్టాఫ్, వర్కర్స్‌ను నియమించలేదని అ న్నారు. ఈ విషయమై నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి, వైద్య శాఖ మంత్రి తక్షణమే 100 పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.ఆయన వెంట మాధవ్, రామకృష్ణ, నరేష్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వమే సంక్షేమ పథకాలు అందించాలి

- బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల జిల్లా
భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డులో అమలు చేస్తున్న స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలని ప్రతిపాదన విరమించుకోవాలని ,బోర్డు అడ్వైజర్ కమిటీని నియమించి ప్రభుత్వమే బోర్డు నుంచి సంక్షేమ పథకాలు అందించాలనీ తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ , సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి ఏఓ భద్రపా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద, సహజ మరణం , శాశ్వత , పాక్షిక , అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పజెప్పాలని ప్రభుత్వం తన బాధ్యతను తప్పుకోవాలని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు.ఈ సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలని ఆగస్టు 21న ఇన్సూరెన్స్ కంపెనీలను టెండర్లకు ఆహ్వానించారని పేర్కొన్నారు. వెల్ఫేర్ బోర్డు అడ్వెంచర్ కమిటీ లేకుండానే బోర్డు ఆమోదంతోనే టెండర్లకు పిలుస్తున్నట్లు ప్రకటించారని అన్నారు. ఖాళీగా ఉన్న ఏ ఎల్ ఓ ఏ సీ ఎల్ డీసీ ఎల్ జూనియర్ సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పరిహారం చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23న హైదరాబాదులోని కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు వేలాది మంది కార్మిక వర్గం కదలి వచ్చి సంక్షేమ బోర్డును కాపాడుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సీతారాములు, జయన, రామకృష్ణ, రాముడు, బండల కృష్ణా పాల్గొన్నారు.

పండ్లతోటలను సాగు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు

మహబూబ్‌నగర్ డెస్క్ : రైతులు పండ్లతోటలపై అవగాహన పెంచుకొని సాగు చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ డీ ఆర్ డీ ఏ పీ డీ నర్సింగ్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఏ బూడిదిపాడు గ్రామంలో పండ్ల తోటల సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండ్ల తోట సాగు చేసి అధిక లాభాలు పొందే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ కింద డ్రాగన్ ఫుడ్స్ సాగు చేసిన రైతులు ప్రభుత్వం కింద ఇచ్చే పథకాలు లబ్ధి పొంది ప్రయోజనం పొందాలన్నారు. ఆయిల్ ఫామ్ ఫుడ్స్ వంటి పండ్లతోటలపై. ప్రభుత్వం నెలకు3 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేస్తుందని పేర్కొన్నారు. మూడు సంవత్సరాలు పాటు ఉపాధి పథకం ద్వారా లబ్ధి పొందచ్చని తెలిపారు. నీటి వసతులు సారవంతమైన భూములను ప్రదేశాల్లోనూ పండ్ల తోటలకు అణువుగా ఉంటుందని అన్నారు. అనంతరం కనుకుంట్ల గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ ద్వారా ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టడం జరిగిందని పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతి , భాస్కర్ , ఏపీఓ శ్రీనివాసులు, ఉపాధి హామీ ఈసీ సౌజన్య, టెక్నికల్ సిబ్బంది , ఫీల్డ్ అసిస్టెంట్లు , పంచాయతీ కార్యదర్శి మహేష్ , రైతులు పాల్గొన్నారు.

మిషన్‌భగీరథ పైప్ లైన్ లీకేజీ..



నవతెలంగాణ - మల్దకల్
మండలంలోని సద్దలోని పల్లి గ్రామంలో మిషన్ భగీరథ గ్రామానికి సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ కావడంతో నీరంతా వృథాగా పోతుంది. దీంతో ఆ నీరు కలుషితమై గ్రామ ప్రజలు రోగాల బారిన పడుతున్న పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ మిషన్ భగీరథ అధికా రులు, గ్రామపంచాయతీ సెక్రటరీ చూసి చూడనట్టు వ్యవహరిన్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి కోసం ఇబ్బందులు కలగకుండా పైపులైన్ల లీకులు బాగు చేయాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు. సద్దలోని పల్లి గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీపై గ్రామపంచాయతీ సెక్రటరీ మిషన్ భగీరథ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పంది ంచిన మిషన్ భగీరథ అధికారులు పైప్ లైన్ లీకేజీ మరమ్మతులు చేస్తున్నారు. దీంతో గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

తిమ్మప్ప స్వామికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - మల్దకల్
వీపనగండ్ల మండలం నుంచి బదిలీపై వచ్చిన నూతన ఎస్సై నందికర్ ఆదిశిలా క్షేత్రం మల్దకల్ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రం చిత్రపటంను ఎస్ఐకి బహుకరించి దేవాలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రవి, చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ నూతన ఎస్సైగా నందికర్..

మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ నందికర్ గతంలో వీపనగండ్ల మండలంలో పనిచేసి మల్దకల్‌కు వచ్చి శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఆయన చార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేర పూరితమైన కార్యకలాపాలు చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని , ఎవరూ అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించరాదని అన్నారు. పోలీస్ కానిస్టేబుళ్లు ప్రజలతో మమేకమై స్నేహపూరితంగా ఉన్నప్పుడే మనపై గౌరవం పెరుగుతుందని అన్నారు.

ఉండవల్లి తహసీల్దార్‌గా హరికృష్ణ



మహబూబ్‌నగర్ డెస్క్ : ఉండవల్లి మండల తహసీల్దారుగా హరికృష్ణ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించి విధుల నిర్వహించారు. ఈయన రాజోలు నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ గద్వాల జిల్లా కేంద్రానికి బదిలీ అయినట్లు తెలిపారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ - ధరూర్
ధరూర్ మండలంలోని చింతరేవుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నమ్మ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియో జక వర్గ ఇంచార్జీ సరితమ్మ ఆదేశాల మేరకు.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాల వెంకట్ రెడ్డి, మధుసూధన్ బాబు, కుర్వ శ్రీనివా సులు, శ్రీనివాస్‌గౌడ్, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, కోటేశ్, చిన్నపాడు ఆంజనే యులు, గుడ్డెం దొడ్డి నర్సింహులు తదితరులు హాజరై బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

భౌతిక కాయానికి నివాళి

నవతెలంగాణ - ధరూర్
జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ ధరూర్ మండలం చింతలేవుల గ్రామానికి చెందిన సురేష్ పెద్దమ్మ సవరమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు వారి స్వగృహానికి చేరుకొని ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు, శేఖర్ నాయుడు, మహబూబ్, అనిల్, కామేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ నాయకులు సహకరించాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

సిద్ధమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నగేష్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా ప్రచురణలో భాగంగా శుక్రవారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి ద్వారా గ్రామ పంచాయతీ, వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించి అన్ని గ్రామ పంచాయతీల్లో ఉంచడం జరిగిందని దీనిని ప్రజలు రాజకీయ పార్టీల ప్రతినిధులు జాబితాలు చూసుకొని ఏమైనా ఫిర్యాదులు ఉంటే లిఖితపూర్వకంగా ఇవ్వాలని ఆయన సూచించారు. ఒకే కుటుంబంలో ని ఓటర్లు వేరువేరు పోలింగ్ బూతులలో ఓట్లు ఉన్నట్లయినా, లేదా ఎవరైనా మరణించినట్లయితే, ఎవరైనా ఒక చోట నుంచి మరొక చోటికి బదిలీ అయినటువంటి వారి ఓట్లు తొలగించాలని, కొత్త పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు వంటి సమస్యలు లిఖితపూర్వకంగా ఇవ్వాలని ఆయన సూచించారు. శనివారం సాయంత్రం లోపు ఫిర్యాదుల స్వీకరణ ఉంటుందని. సెప్టెంబర్ 26 వరకు అన్ని ఫిర్యాదులు పరిష్కరించి సెప్టెంబర్ 28న తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటివరకు స్పెషల్ సమ్మరీ రివిజన్లో భాగంగా బూత్ లెవెల్ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త ఓటర్ల నుండి దరఖాస్తులు మరియు మరణించిన ఓటర్ల పేరు సేకరించడం జరుగుతుందని. వనపర్తి పట్టణంలో ఇప్పటివరకు 820 మంది మరణించిన ఓటర్ల పేరు సేకరించడం జరిగిందని ఆయన అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 4.5 సంవత్సరాల వయసు ఉన్న పిల్లల జాబితా తీసుకొని వారిని ఓటర్ జాబితాలో పేర్ల నమోదు చేసి విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఐదు పోలింగ్ స్టేషన్ల స్థలం మార్పిడి



చేయడం జరుగుతుందని, పేరు మార్పిడి ఎనిమిది పోలింగ్ స్టేషన్లో కొత్తగా 20 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని. దేవరకద్ర, ఆత్మకూరు, అమర చింత ప్రాంతంలో 10 కొత్త పోలింగ్ స్టేషన్లో ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయడం జరిగిందని ,ఇంకా ఏమైనా అవసరం ఉంటే ప్రతిపాదనలను ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కొంతమంది రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్ని సమస్యలు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. కొన్నిచోట్ల డబుల్ ఓట్లు ఉన్నాయని. అదేవిధంగా చనిపోయిన ఓటర్ల పేరు సైతం కొన్ని తొలగించాల్సి ఉందని వారన్నారు. పనిభారం వల్ల బూత్ లెవెల్ అధికారులు ఓటర్ జాబితా పై సరిగా పనిచేయడం లేదని వారు ఆరోపించారు. దీనిపై స్పందించిన అదనపు కలెక్టర్ ఫిర్యాదులు లిఖితపూర్వకంగా ఇవ్వాలని, అన్ని ఫిర్యాదులను పరిష్కరించి శుద్ధమైన ఓటర్ జాబితా రూపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎస్ పద్మావతి ,డిపిఒ సురేష్, తహసీల్దార్ కిషన్ నాయక్ ,,చాంద్ పాషా, డి ఎల్ పి ఓ రఘునాథ్ ,పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుండి వేనాచారి, రాజేంద్రప్రసాద్ , టీఆర్ఎస్ నుండి సయ్యద్ జమీల్ ,సీపీఐ(ఎం) నుంచి ఎండి జబ్బార్ ,బీజేపి పార్టీని బి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

• ఎంపీడీఓ జయరాం



నవతెలంగాణ- నవాబుపేట

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ఎంపీడీఓ జయరాం నాయక్ యన్మంగండ్ల గ్రామంలో వీధుల్లో తిరిగి పరిశీలించారు.గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి అని సూచించారు.దోమల నివారణ చర్యలు తీసుకోవాలని నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలి అని అన్నారు.దోమల ద్వారా సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ జ్యోతి పంచాయతీ కార్యదర్శి గ్రామ పారిశుద్ధ్య కార్మికులు ఆశా వర్కర్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

సింగిల్ విండో వైస్ చైర్మన్ హుజూర్ శ్రీనివాసులు గణేష్ లడ్డు కైవసం

• మండలంలోనే అత్యధిక ధర పలికిన వినాయకుడి లడ్డు



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలోగల మొల్ల చింతలపల్లి గ్రామంలో నేతాజీ యువజన బృందం 33వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతిష్ఠించిన వినాయకుని లడ్డు ప్రసాదం కొల్లాపూర్ మండలంలోనే అత్యధిక ధర రూ.1,50,001 పలికింది. ఈ లడ్డు ప్రసాదాన్ని కొల్లాపూర్ మండల సింగిల్ విండో వైస్ చైర్మన్ హుజూర్ శ్రీనివాసులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా హుజూర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ లడ్డు ప్రసాదం వేలంపాటలో తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అదేవిధంగా ఈ లడ్డు ప్రసాదాన్ని బంధువులకు పంచిపెట్టి తన సొంత పొలంలో కూడా జల్లితే పంటలు బాగా పండుతా యన్నారు.



వెల్దండ : మండల పరిధిలోని కొట్ర గ్రామంలో జై శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద లడ్డు వేలం పాటలో కాయితి సుధీర్ మొదటి లడ్డూను రూ.40,116కు దక్కించుకున్నారు. అలాగే రెండవ లడ్డును చలమల వెంకటయ్య రూ.24,116కు దక్కించుకున్నారు. లడ్డు గ్రహీతలకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి లడ్డూలను అందజేశారు. అనంతరం గణనాథుని గ్రామ సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు రవీందర్ యాదవ్, తిరుపతి గౌడ్, అరవింద్, శివ యాదవ్, సాయిరామ్, సాయి, శివ, అర్షిత్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీ హనుమాన్ నగర్ లో ప్రతిష్ఠించిన వినాయకుని నిమజ్జన,ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డు సవాల్ బీసీ కాలనీకి చెందిన మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు నాలుగు లక్షల అరవై వేలకు(4.60) దక్కించు కుచున్నారు. ఆత్మకూరు పట్టణ చరిత్రలో రికార్డు సృష్టించారు. నిమజ్జన ఊరేగింపు అంగరంగ వైభవంగా గురువారం సాయంత్రం నుండి రాత్రి వరకు కొనసాగింది. కార్యక్రమంలో బీసీ కాలనీ ,పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధల మధ్య మీలా ఉన్ నబీ జూలూస్

నవ తెలంగాణ - నాగర్ కర్నూల్ రూరల్

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మీలాద్ ఉన్ నబీ మాసాన్ని పురస్క రించుకొని శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య జూలూస్ (శోభ యాత్ర) నిర్వహించారు. జిల్లా కేంద్రానికి చెందిన ముస్లిం యువ కుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రార్థనల అనంతరం రంగురంగుల జెండాలను చేతబూని పెద్దలు యువకులు పిల్లలు "నారయే తక్బీర్"ఉత్సాహ నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు. మహమ్మద్ ప్రవక్త కీర్తిని కొనియాడుతూ యువకులు ముందుకు సాగారు. సంత బజార్, జాఫర్ పెట్రోల్ పంప్ నుంచి ప్రధాన రహదారి గుండా పుల్లారెడ్డి హాస్పిటల్ రోడ్డు, రాంనగర్ కాలనీ వీధుల గుండా పాత మార్కెట్ యార్డ్ నుంచి ప్రధాన రహ దారిపై ర్యాలీ కొనసాగింది. అనంతరం వక్ఫ్ కాంప్లెక్స్ పై జెండా ఆవిష్కరణతో కార్యక్ర మాలు ముగిశాయి. ఈ కార్యక్ర మంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ సాదిక్ పాషా, మహమ్మద్ ఇబ్రహీం, షేక్ యాకూబ్ బావజీర్, మహ్మద్ హబీబ్ ఖాన్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ ఉర్ రహ్మాన్, హజ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్, కౌన్సిలర్ మహమ్మద్ నిజాం, జామా మస్జిద్ ఇమామ్ అబ్దుల్ హక్, మైనారిటీ యువజన నాయకులు మహమ్మద్ ఖాదర్, మహ్మద్ ఖాజా బాబా లతోపాటు దావతే ఇస్లామి ఇండియా నాగర్ కర్నూల్ జిల్లా బాధ్యులు మహమ్మద్ మోసిన్ అత్తారి, అన్వర్ అత్తారి, మహమ్మద్ జాకీర్ సిద్దిఖీ లతోపాటు పెద్ద సంఖ్యలో యువకులు ముస్లిం పెద్దలు చిన్నారులు పాల్గొన్నారు. డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిఐ కనకయ్య పోలీసులు భద్రతను పర్యవేక్షించారు.

ముస్లిం గోల్డ్ మర్చంట్ ఆధ్వర్యంలో అన్నదానం

మిలాద్ ఉన్ నబీ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం జామా మస్జిద్ ఆవరణలో నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన ముస్లిం బంగారు వ్యాపార దుకాణ యజమానులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహమ్మద్ ఖలీల్, సాదిక్ అలి, సాజిద్,మాజీద్, మొసిన్ లతోపాటు బంగారు దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకి సబ్సిడీ గ్యాస్ ప్రాత్రల పంపిణీ

నవతెలంగాణ- ఐటిక్యాల

ఏఐసీసీ సెక్రెటరీ మాజీ ఎమ్మెల్యే డా ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు కొండెరు గ్రామం ఎర్రవల్లి మండలం జోగులాంబ గద్వాల జిల్లా లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని పంచాయతీ కార్యాలయంలో మహాలక్ష్మి పథకం లబ్దిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సోమనాద్రి పోతురాజు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమనాద్రి పోతురాజు ,సిరాజ్, జాకీర్,కె.బీచుపల్లి, తిమ్మప్ప గౌడ్, మెస్త్రి బీసన్న,మంద యోహాను,పబుల్ రాజు,జి. వెంకటేష్, గ్రామ లబ్దిదారులు, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల గురుకుల విద్యాలయంలో శుక్రవారం వై ఆర్ జి కేర్ సంస్థ లింకు వర్కర్స్ స్కీం వర్కర్స్ ప్రోగ్రాం కింద 9 10 తరగతుల విద్యార్థినిలకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వై ఆర్ జి కేర్ సంస్థ సూపర్వైజర్ నాగార్జున మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నాలుగు రకాలుగా వ్యాప్ చెందుతుందని కలుషితమైన సూది చిరంజీని వాడడం వల్ల, ఎయిడ్స్ వ్యాధి సోకిన వారి నుండి రక్తాన్నితీసుకోవడం వల్ల, ఎయిడ్స్ వ్యాధి సోకిన వారితో లైంగిక సంబంధాల ద్వారా, తప్పనిసరి పరిస్థితుల్లో కండోమ్స్ వాడాలని, అలాగే ఎయిడ్స్ వచ్చిన గర్భవతులు కాన్పులు చేయించుకుంటే శిశువుకు ఎయిడ్స్ వ్యాధి రాకుండా నివారించవచ్చునని ఆయన సూచించారు. .ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ వైస్, సిఎంఓ సురేందర్, కొల్లాపూర్ ఐసిటిసి కౌన్సిలర్ బాలపీరు, కేజీ బీవీకళాశాల ప్రిన్సిపల్ లలిత, ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

మాత శిశు సంరక్షణలో వసతులు కల్పించాలి

వనపర్తి రూరల్ : మాత శిశు సంరక్షణ కేంద్రంలో సరైన వసతులు కల్పించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి అన్నారు. శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆసుపత్రి వద్ద సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సర్వే ద్వారా పలు అసౌకర్యాలను వారు గుర్తించారు .వనపర్తి జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు లో గల మాత శిశు సంరక్షణ కేంద్రంలో సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రేడియాలజిస్ట్ లేకపోవడం ద్వారా గర్భిణీ స్త్రీలకు అవసరమైనటువంటి స్కానింగ్ కొరకు రేడియాలజిస్ట్ లేకపోవడం ద్వారా, ఇతర వైద్య సేవలు ఆలస్యం కావడం జరుగుతుందని దీని ద్వారా గర్భిణీలు మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారుఆమె వెంట ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయి లీల ,కోశాధికారి కవిత ,సహాయ కార్యదర్శి ఉమా ఉన్నారు.

పోషక ఆహారంపై అవగాహన

నవతెలంగాణ - బల్మూరు

పోషణ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వీరం రామాజీ పల్లి గ్రామంలో పోషక ఆహారంపై అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన లబ్దిదారుల పోషక ఆహార సమావేశంలో సిడిపిఒ దమయంతి పాల్గొని లబ్దిదారులతో మాట్లాడారు. లబ్దిదారులు అంగన్వాడి కేంద్రాల్లో అందించే పోషణ ఆహారంతో పాటు ఇంటి వద్ద కూడా లభించే కూరగాయలు ఆకుకూరలలో తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి సిబ్బందితో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సాయిచంద్ జయంతి



నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గాయకులు, ఉద్యమ నాయకులు వేద సాయి చందు గారి జయంతి సందర్భంగా అభిమానులు రాజాపూర్ చౌరస్తా వద్ద కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిచంద్ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అభిమానులుతదితరులు పాల్గొన్నారు. అనంతరం జడ్చర్ల సత్యేశ్వరా అనాథ ఆశ్రమంలో అనాథలకు అన్నదాన కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర మాజీ గిడ్డంగుల చైర్మన్ వేద రజినీ అన్నదాన కార్యక్రమం చేశారు. పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్, పార్టీ వైస్ ప్రెసిడెంట్ రవమళ్ళ యాదగిరి, మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్, జడ్చర్ల యూత్ వింగ్ అధ్యక్షులు వీరేష్,కౌఆర్ సేవాదళ్ అధ్యక్షులు సున్నపు శ్రీనివాస్‌సీను నాయక్, బీమగాళ్ల నర్సిములు, బైండ్ల నరసింహ, రంజిత్ నాయక్,పల్లె రవి, చంద్రయ్య, దాసు, బుర్ర అనిల్ కుమార్ నియోజకవర్గ యూత్ వింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలన

నవ తెలంగాణ వనపర్తి రూరల్

పాలిటెక్నిక్ కళాశాల ముందు జరుగుతున్న టువంటి ఫ్లోరింగ్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పాలిటెక్నిక్ కళాశాల ముందు సీసీ రోడ్డు పాలిటెక్నిక్ భవనం కంటే ఎక్కువ ఎత్తులో వేయడం వలన వర్షపు నీరు మొత్తం భవనంలోనికి పోతున్నం దువల్ల వనపర్తి శాసనసభ్యులు తుడిమేగారెడ్డి ఆదేశాల మేరకు రోడ్లు భవనం శాఖ అధి కారులు ఫ్లోరింగ్ పనులను ప్రారంభించారు. పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య ,పట్టణ అధ్యక్షులు చీరల విజయ, లక్కాకుల సతీష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఇర్ఫాన్,తదితరులు ఉన్నారు

బడిడు పిల్లలను బడిలో చేర్పించాలి

గట్టు : గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో ఎంవీఎఫ్ ఫౌండేషన్ జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ సాయికుమార్ ఆధ్వర్యం లోగట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించ డానికి స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం నిర్వ హించారు.పాఠశాలలోని ఉపాధ్యాయులతో బల్గేర.రామకృష్ణ నాయుడు గట్టు మండల ఇన్చార్జి సదానందం, గ్రామ పెద్దలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు